
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ

UNICAM SYSTEMS
CP PLUS enhancing vision
Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 229 | ది. 18-11-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 229 | Date : 18-11-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## బీహార్ అసెంబ్లీలో విపక్ష నేతగా తేజస్వి ఎన్నిక



**పాట్నా,నవంబర్ 17 (వార్తాప్రభ) :** రాష్ట్రీయ జనతాదళ్ నేత తేజస్వి యాదవ్ బీహార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఎన్నిక య్యారు. పాట్నాలోని తేజస్వి నివాసంలో సోమవారంనాడు జరిగిన ఆర్జేడీ ఎమ్మెల్యేల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రఘోపూర్ నియోజవర్గం నుంచి ఎమ్మెల్యేగా తేజస్వి గెలిచారు. ఆర్జేడీ ఎమ్మెల్యేలు జరిపిన సమావేశంలో ఎన్నికల్లో 'మహాగఠ్‌బంధన్' ఓటమికి కారణాలను విశ్లేషించినట్టు తెలుస్తోంది. ఆర్జేడీ దయనీయ పరిస్థితికి లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య కారణమంటూ ఆరోపించిన సంజయ్ యాదవ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. విస్తృత చర్చల అనంతరం ఈవీఎంల హ్యాకింగ్, ఎన్నికల కమిషన్ పక్షపాత వైఖరే ఓటమికి కారణాలనే అభిప్రాయానికి వచ్చారు. ఈనెల 14న వెలువడిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే మూడింట రెండు వంతులకు పైగా సీట్లు గెలిచి ఘన విజయం సాధించింది. 243 సీట్లలో ఎన్డీయే 202 సీట్లు గెలుచుకోగా, మహాకూటమి 35 స్థానాలకు పరిమితమైంది. వీటిలో 25 స్థానాలను ఆర్జేడీ గెలుచుకుంది. కాంగ్రెస్ కేవలం 6 సీట్లకే పరిమితమైంది.

## డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు




**హైదరాబాద్,నవంబర్ 17 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 నెలలుగా స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీకాలం ముగిసిపోవడంతో.. ఈ ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో.. రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన వారోత్సవాలు ముగిసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ప్రభుత్వం తొలుత డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన వారోత్సవాలు' నిర్వహించనుంది. ఈ వారోత్సవాల్లో కొత్త సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం.. వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి ముఖ్యమైన పనులు ఉంటాయి. ఈ కార్యక్రమం పూర్తయిన వెంటనే.. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల ఆలస్యానికి ప్రధాన కారణం బీసీ రిజర్వేషన్ల అంశమే. గతంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. అయితే.. ఈ రాజకీయ నిర్ణయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించడంలో సమస్యలు ఎదురయ్యాయి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు అనే నియమం ఇక్కడ అడ్డు తగులుతోంది. రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఉండేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 50 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని.. అయితే పార్టీ పరంగా మాత్రం 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని గతంలో నిర్ణయించింది. ఈ న్యాయపరమైన అంశాలను పరిష్కరించడానికి కొంత సమయం అవసరమైంది.

**మొదట సర్పంచ్‌ల ఎన్నికలు..** ఈ ఆలస్యం కారణంగా.. ప్రభుత్వం ఎన్నికలను దశలవారీగా నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. మొదట సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత కొంత సమయం తీసుకుని ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. స్థానిక సంస్థల పాలకవర్గాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో, మండలాల్లో అభివృద్ధి పనులు మందగిస్తున్నాయి. కాబట్టి.. తాజా కేబినెట్ నిర్ణయంతో డిసెంబర్ నెలలోనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉండటంతో.. ప్రజలు, రాజకీయ పార్టీలు ఈ పరిణామాలను ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. కేబినెట్ నిర్ణయాల్లో భాగంగా.. సౌదీలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించాలని కేబినెట్ తీర్మానించింది. ప్రమాద స్థలాన్ని పర్యవేక్షించడానికి.. బాధిత కుటుంబాలకు సహాయం అందించడానికి మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీ అరేబియాకు పంపాలని నిర్ణయించింది. మృతదేహాలకు అక్కడే.. వారి మత సంప్రదాయం ప్రకారం ఖననం చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం బాధిత కుటుంబాల నుంచి ఇద్దరి చొప్పున కుటుంబ సభ్యులను సౌదీకి ప్రభుత్వ ఖర్చుతో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది.

## నవ్యాంధ్రకు నూతన శకం ఆరంభం సీఐఐతో శ్రీకారం

- ఫలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మంత్రి నారా లోకేష్ కృషి... భారీ పెట్టుబడులతో ప్రభుత్వం ఖుషి
- రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- విశాఖ కేంద్రంగా వరాల వాన...ఐటీ సెక్టార్ కు కొత్త ఊపిరి
- సీఐఐ సమ్మిట్ సక్సెస్ .. పెట్టుబడిదారులకు స్వర్గ ధామం ఆంధ్ర ప్రదేశ్



**టెక్కలి,నవంబర్ 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విజయవంతంగా పూర్తైన విశాఖ సిఐఐ సమ్మిట్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభివర్ణించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి వర్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడుల హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ చేపట్టిన వ్యూహాత్మక కృషికి ఈ సదస్సు ప్రత్యక్ష ఫలితమని తెలిపారు. గత ఐదేళ్లలో విధ్వంసకర విధానాలతో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన ప్రధాన కంపెనీలు కూడా, కొత్త ప్రభుత్వంలోని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పద్ధతులకు ఆకర్షితులై తిరిగి ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రెండు రోజుల్లోనే భారీ ఎత్తున పెట్టుబడులు రావడం, 613 ఒప్పందాల ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షలకుపైగా ఉద్యోగాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చాటుతున్నాయని అన్నారు. సదస్సు మొదలుకాకముందే రూ.3.65 లక్షల కోట్ల కొత్త పెట్టుబడులు రావడం, 35 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం రాష్ట్రంపై పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. తొలి రోజు ఒక్కరోజే ?8.26 లక్షల కోట్ల భారీ ఒప్పందాలు నమోదవడం చంద్రబాబు గారి నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్ పైకి వచ్చిందని అచ్చెన్నాయుడు గారు అన్నారు. పెట్టుబడులు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండారాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలలో సమానంగా విస్తరించేలా ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. పవర్, డ్రోన్స్, రీన్యూవబుల్ ఎనర్జీ, టెక్స్‌టైల్స్ రంగాల్లో రాయలసీమ వేగంగా ఎదుగుతుండగా, కోస్తాంధ్రలో క్వాంటం, ఆక్వా, పెట్రో, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో డేటా టెక్, ఐటి, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో ఘన అభివృద్ధి జరుగుతోందన్నారు. ప్రతి జిల్లాకు ప్రాధాన్యం, ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుఇవే నిజమైన వికేంద్రీకరణ లక్ష్యాలని మంత్రి స్పష్టం చేశారు. "సదస్సు విశాఖలో జరిగినా%ౌ% పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రాన్ని కవర్ చేశాయి. ఈ పెట్టుబడుల సునామీతో ఆంధ్రప్రదేశ్ మళ్లీ భారతదేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలుస్తుంది," అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలం

- తొర్రూర్ లో తొలి రోజున 59 ప్లాట్ల విక్రయాల ద్వారా రూ. 46 కోట్ల ఆదాయం .
- మంగళవారం మరో 104 ప్లాట్లకు బహిరంగ వేలం

**హైదరాబాద్,నవంబర్ 17 (వార్తాప్రభ) :** రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అధ్వర్యంలోని ఓపెన్ ప్లాట్ల విక్రయాలకు మరోసారి మంచి స్పందన వచ్చింది. నగర శివారు ఒ ఆర్ ఆర్ కు సమీపంలో ని తొర్రూర్, కుర్మల్ గూడ, బహదూర్ పల్లి, ప్రాంతాలో ని 163 ప్లాట్ల కు బహిరంగ వేలం నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ బహిరంగ వేలంలో తొలి రోజున తొర్రూర్ లోని 59 ప్లాట్లకు వేలం నిర్వహించారు. ఈ విక్రయాల్లో అత్యధికంగా చదరపు గజానికి రూ. 39 వేల ధర పలికింది. మొత్తం మీద ఈ ప్రాంతంలో చదరపు గజానికి సగటున రూ. 28,700 ధర పలికింది. ఇక్కడి భూములకు కనీస ధర రూ. 25 వేలు గా నిర్ధారించి వేలం నిర్వహించారు. సోమవారం నాటి విక్రయాల ద్వారా మొత్తం రూ. 46 కోట్ల మేర ఆదాయం వచ్చిందని స్వగృహ కార్పొరేషన్ ఎం. డి. వి. పి. గౌతమ్ తెలిపారు. ఈ వేలం పాటలో 110 మంది బిడ్డర్లు పాల్గొన్నారన్నారు. తొర్రూర్ ప్రాంతం లోని మిగిలిన 65 ప్లాట్లకు, కుర్మల్ గూడ లోని 25 ప్లాట్లు, బహదూర్ పల్లి లోని 13 ప్లాట్లకు మంగళవారం నాడు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఒకే కుటుంబానికి చెందిన 18 మంది దుర్మరణం

- సౌదీ ప్రమాదంలో వెలుగుచూసిన విషాదం
- బస్సు ప్రమాదంలో నల్లకుంట వాసులు 18 మంది మృతి
- మక్కా యాత్రకు వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన 18 మంది.



**హైదరాబాద్, నవంబర్ 17 (వార్తాప్రభ) :** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది మృతుల వివరాలు అందుతున్నాయి. చనిపోయిన వారిలో విద్యానగర్? నల్లకుంటకు చెందిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి నసీరుద్దీన్(65) కుటుంబంలోని 18 మంది దుర్మరణం పాలయ్యారు. వీరిలో నసీరుద్దీన్, ఆయన భార్య ముగ్గురు కుమార్తెలు, కుమారులు, కోడళ్లు వారి పిల్లలు అంతా కలిపి 18 మంది మృత్యువాత పడ్డారు. వీరిలో 10మంది పిల్లలు ఉన్నారు.

**నసీరుద్దీన్ ఇంటికి టీపీసీసీ చీఫ్ :** విద్యానగర్‌లోని నసీరుద్దీన్ ఇంటికి టీపీసీసీ చీఫ్? మహేశ్ కుమార్‌గౌడ్ వెళ్లి వారి బంధువులను ఓదార్చారు. ఒకే కుటుంబంలో 18 మంది మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంఐఎం ఎమ్మెల్సీ రహ్మత్? బేగ్ నసీరుద్దీన్ కూడా మృతుల? బంధువులను పరామర్శించారు.

**మంత్రి అజారుద్దీన్ సారథ్యంలో సౌదీకి :** సౌదీ బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. మంత్రి అజారుద్దీన్ సారథ్యంలో ప్రభుత్వ ప్రతినిధి బృందం సౌదీ వెళ్లనుంది. ఈ బృందంలో ఎంఐఎం ఎమ్మెల్యే, మైనారిటీ విభాగానికి చెందిన అధికారి ఉండనున్నారు. మృతదేహాలకు సౌదీలోనే అంత్యక్రియలు చేయించాలని నిర్ణయం తీసుకున్నారు. కుటుంబానికి ఇద్దరిని చొప్పున తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అటు బీఆర్?ఎస్ తరపున ఆ పార్టీ నేతల బృందం కూడా సౌదీ వెళ్లాలని నిర్ణయించింది.

**డీజీల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతోనే :** మక్కా యాత్రికులతో వెళ్తోన్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో సౌదీ అరేబియాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మక్కా యాత్రను ముగించుకొని మదీనా వెళ్తుండగా సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల ప్రాంతంలో (భారత కాలమానం ప్రకారం) ఈ ఘోరమైన ఘటన జరిగింది. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి వేగంగా బస్సు మొత్తానికి వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా 45కు చేరింది. 20 మంది మహిళలు, 11 మంది చిన్నారులు సహా మొత్తం 45 మంది సజీవ దహనమయ్యారు.

**సంతాపం తెలిపిన ప్రముఖులు :** రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మదీనాలో భారత పౌరులకు జరిగిన ప్రమాదంపై తీవ్ర సంతాపం తెలిపారు. ప్రభావిత కుటుంబాలకు రియాద్‌లోని ఎంబసీ, జెడ్డాలోని కాన్సులేట్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నాయని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అలాగే మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ప్రార్థించారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అసదుద్దీన్ :** సౌదీ రోడ్డు ప్రమాద ఘటనపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రియాద్‌లో భారత ఎంబసీతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ప్రమాద ఘటనపై మరిన్ని వివరాలు సేకరించాలని వారిని కోరినట్లు చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన రెండు ట్రావెల్ ఏజెన్సీలతోనూ కాంటాక్ట్ అయినట్లు తెలిపారు.

## కుంగిన ట్రంక్ లైన్ పరిశీలించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..


- కొత్త ట్రంక్ లైన్ నిర్మాణానికి హామీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



**ఎల్బీనగర్,నవంబర్ 17 (వార్తాప్రభ) :** నియోజకవర్గ పరిధిలోని హయత్‌నగర్ డివిజన్ కు చెందిన పద్మావతి కాలనీలో కుంగిన ట్రంక్ లైన్‌ను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. నివాసితులు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలను తెలుసుకుని, 20 ఏళ్ల క్రితం వేసిన లైన్ ప్రస్తుత అవసరాలకు సరిపోక సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కాలనీలో చెరువునీరు డ్రైనేజ్‌లోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లలో ఎందుకిలా జరుగుతోంది

- వార్డెన్లు ఏం చేస్తున్నారు
- రోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదు
- ఇలాంటి సంఘటనలు ఇకపై జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు
- సంక్షేమ హాస్టళ్ల పనితీరుపై ప్రధాన కార్యదర్శి విజయానంద్ అసంతృప్తి
- పనితీరు మెరుగుపడకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



**అమరావతి,నవంబర్ 17 (వార్తాప్రభ) :** సంక్షేమ హాస్టళ్లలో వరుస సంఘ టనలు ఎందుకు జరుగుతున్నాయి, హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు అంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి కె. విజయానంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్టీజీఎస్‌లో సోమ వారం పబ్లిక్ పర్ సెప్షన్ పైన, వివిధ శాఖల పనితీరుపైన సమీక్ష నిర్వహిం చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలు అస్వస్థతకు గురైన అంశాన్ని ఆయన ఈ సమావేశంలో ప్రస్తావించి అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసలు సంక్షేమ హాస్టళ్లలో ఏం జరుగుతోంది అంటూ ఆయన అధికారులను ప్రశ్నించారు. వరుస సంఘటనలు జరుగుతుంటే కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు. హాస్టళ్లలో పరిశుభ్రత, శు చికరమైన భోజనం, విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి గురించి పట్టించుకోకుండా వారు ఇంకేం పనిచేస్తున్నారని ప్రశ్నించారు. వార్డెన్లు ఏం పట్టించుకోరా? ఇంత బాధ్యతారాహిత్యంగా పనిచేస్తుంటే చర్యలు తీసుకోకుండా మీరేం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. హాస్టళ్లలో ప్రతి రోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదన్నారు. నీటి పరీక్షలకు చేయించడానికి ప్రతి చోటా సదుపాయాలున్నాయని వాటిని ఎందుకు ఉపయోగించు కోవడం లేదన్నారు. హాస్టళ్ల పనితీరు ఇలాగే ఉంటే ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించబోదని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. హాస్టళ్ల పనితీరు మెరుగుపడాలని, స్వచ్ఛాంధ్ర నిధులతో అన్ని హాస్టళ్లలో ఎక్కడా కూడా మరుగుదొడ్లు, బాత్‌రూముల కొరత అనేదే లేకుండా చ

## ఆహార భద్రత చట్టం అమలుపై నిరంతర పర్యవేక్షణ

- ప్రజా పంపిణీ వ్యవస్థ, మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక దృష్టి
- చట్టం స్ఫూర్తితో అధికారులు అడుగులు వేయాలి
- రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ సీహెచ్.విజయ ప్రతాప్‌రెడ్డి
- జిల్లాలో విస్తృతంగా తనిఖీలు చేసిన ఆహార కమిషన్ ఛైర్మన్

**విజయవాడ/తిరువూరు/జి.కొండూరు,నవంబర్ 17 (వార్తాప్రభ) :** జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలుపై నిరంతర పర్యవేక్షణ ఉంటోందని,ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థ, మధ్యాహ్న భోజనం కార్యక్రమాలపై దృష్టిసారిస్తున్నట్లు రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ సీహెచ్.విజయ ప్రతాప్‌రెడ్డి అన్నారు.సోమవారం రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ సీహెచ్.విజయ ప్రతాప్‌రెడ్డి జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో జాతీయ ఆహార భద్రత చట్టం అమలు తీరుతెన్నులను ప్రత్యక్షంగా పరిశీలించా రు.చట్టం స్ఫూర్తికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది అడుగులు వేసేలా మార్గనిర్దేశనం చేశారు.విజయవాడ అర్బన్ పరిధిలోని పటమటలో రెండు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, చిన్నారులు, బాలింతలకు అందుతున్న పోషకాహారానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు.అనంతరం కృష్ణలంక లోని పొట్టి శ్రీరాములు మునిసిపల్ హైస్కూల్‌ను సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా చిన్నారులకు అందించేందుకు





ఆహారాన్ని సిద్ధం చేస్తుండగా కమిషన్ ఛైర్మన్ సరుకుల నాణ్యత, మెనూ అమలును పరిశీలిం చారు. సింగ్ నగర్‌లోని ఎంకే బేగ్ పాఠశాలలను కూడా ఆయన తనిఖీ చేశారు. తిరువూరులోని బాలికోన్నత పాఠశాలతో పాటు ఎస్సీ, బీసీ హాస్టళ్లను కూడా తనిఖీ చేశారు.

**కుంటముక్కల అంబేద్కర్ గురుకులం, వెలగలేరు జెడ్పి పాఠశాల సందర్శన:** ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండల పరిధి లోని కుంటముక్కల డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం, వెలగలేరు జెడ్పి పాఠశాలను రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ సీహెచ్.విజయ ప్రతాప్ రెడ్డి సందర్శించారు.కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థు లతో ముచ్చటించారు.క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా పౌర సరఫరాలు, ఐసీడీఎస్, విద్యాశాఖ, ఆహార భద్రత, లీగల్ మెట్రాలజీ తదితర శాఖల అధికారులతో విజయ ప్రతాప్ రెడ్డి మాట్లాడారు.చట్టం అమల్లో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనం ముఖ్యమని, చట్టం స్ఫూర్తికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది అడుగులు వేసేలా ఆహార కమిషన్ పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్‌వో ఎ.పాపారావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టి.సతీష్ కుమార్, డీఈవో యూవీ సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కుల బాంధవుల సమావేశం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 17, (వార్తాప్రభ) :** పద్మశాలి కుల బాంధవుల సమావేశం ఆదివారం గాజులరామారం డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి నగర్ ఫేస్-1, రోడ్ నెంబర్-5లో ఉన్న కస్తూరి బాలరాజు ఇంటి వద్ద విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి వంద మందికి పైగా పద్మశాలి బంధువులు హాజరై ఐక్యత శక్తికి నిదర్శనంగా నిలిచారు.

**- సంఘ బలోపేతంపై చర్చలు** పద్మశాలీల ఐక్యత, పద్మశాలీల అభివృద్ధి అనే ధ్యేయంతో ఈ సమావేశంలో డివిజన్ స్థాయి పద్మశాలి సంఘాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరంపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. బలమైన సంఘం ద్వారానే సమస్యల పరిష్కారం, సేవా కార్యక్రమాల నిర్వహణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని పాల్గొనిన వారు అభిప్రాయపడ్డారు.- కార్తీకమాస వనభోజనాల ఏర్పాట్లపైఈనెల 19వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గాజులరామారంలోని పెద్దమ్మ ఆలయ ప్రాంగణంలో జరగనున్న కార్తీక మాస వనభోజనాల కార్యక్రమంపై ఏర్పాటు చేయాల్సిన బాధ్యతలు, సమన్వయ చర్యలపై సభ్యులు చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశాన్ని కస్తూరి బాలరాజు, సాయినాథ్ నేత, తెలంగాణ సాయి , సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రుద్ర దూలపా,పాపాన్ని కృష్ణ, ఎలిగేటి శ్రీదేవి, అరువ పాండు, అవిడపు సతీష్, నాగభూషణం, రాజశేఖర్ శేకర్ సౌండ్స్,వంగరి అఖిల్,బుర్ల ముకేశ్, టి రమేష్ , డివిజన్ పద్మశాలి బాంధవులు భారీగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కొప్పుల వెలమ సంక్షేమ అసోసియేషన్స్ వారి ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజన మహోత్సవం.



**కుత్బుల్లాపూర్, నవంబర్ 17, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్, చింతల్ , హెచ్ఎంటి -పోచమ్మ టెంపుల్ ఆవరణలో ఐదు వేల మంది పైగా సభ్యులతో భాగ్యనగర్ కొప్పుల వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్తీక మాస వనభోజన మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు, అధ్యక్షులు దత్తి కృష్ణం నాయుడు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ%శీ% నాయుడు, కమిటీ వారు. క్రమశిక్షణతో భోజన కార్యక్రమాలు, కూచిపూడి నృత్య ప్రదర్శన, ఆటలు, పాటలు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం విజేతలకు బహుమతులు, అలాగే పెద్దలను శాలువా మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమము విజయవంతంగా నిర్వహించినందుకు కమిటీ వారు, కుల పెద్దలు సంఘం వారు అనేక విధంగా సహాయ సహకారాలు అందించినందుకు పలువురు ధన్యవాదాలు తెలియజేశారు.

## కామ్రేడ్ పుల్లారెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం.

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న.**



**నరసింహుల పేట నవంబర్ 17(వార్తా ప్రభ)**పమటిమటిగూడెం గ్రామంలో..సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీఆధ్వర్యంలో సోమవారం . పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.కామ్రేడ్ పుల్లా రెడ్డి 42వ వర్ధంతి సభ ఈనెల 19న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు. జరుగు సభ.పోస్టర్.ను ఆవిష్కరించారు. పార్టీ కార్యకర్తలు, రైతు-కార్మికులు, యువత పాల్గొని అమరుడికి నివాళు ..అర్పించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న మాట్లాడుతూ భూమి కోసం , భుక్తి కోసం పీడిత ప్రజల, ముక్తి కోసం పుల్లా రెడ్డి ఉద్యమంలో జీవించి ఉన్నారు ప్రతిఘటన ఉద్యమాలతోపాటు అధ్యయనం-రచనలు అనే ద్వంద్వాయుధాన్ని సమర్థవంతంగా నడిపిన ఆయన సిద్ధాంత ప్రతిభ ఈ రోజున మనకు దిక్సూచి. అని అన్నారు. అంతేకాకుండాఅసమానతలు, దోపిడి, పీడన ఉన్నంతకాలం ప్రతిఘటన.ఉంటుంది. ఇది ఒక వ్యక్తి లేదా సంస్థ కాదు %-% ఇది భూస్వామ్య-కార్పొరేట్-సామ్రాజ్యవాద దోపిడీ వ్యవస్థపై వర్గపోరాటఆచరణాత్మక రూపం. అని అన్నారు. దోపిడీ ఉన్నంత వరకు ప్రతిఘటన ఉద్భవిస్తుంది, బలపడుతుంది, భూకబ్జాలు . కార్పొరేట్ దాడి.ఉదాహరణ: అని ఇది కేవలం భూమి కాదు .ఆదివాసీ సంస్కృతి, జీవనోపాధి నిర్మూలన. పుల్లా రెడ్డి సిద్ధాంతం.భూమి లేని రైతు %-% జీవచ్ఛవం. ఆర్థిక అసమానత %-% ధనిక-పేద అంతరంఉదాహరణ: 2025లో భారతదేశంలో .ధనికులు 40సంపద .అదానీ సంపద 1 లక్ష కోట్లు పెరిగితే, 70 కోట్ల మంది రోజుకు .150 కంటే తక్కువతో జీవిస్తున్నారు.ఇది అర్ధ-సామంత వ్యవస్థ కాదు కార్పొరేట్ సామంతవాదం. నక్సలైజం ఈ తరానికి ప్రతిఘటన రూపం.కార్మిక హక్కుల రద్దుఉదాహరణ.లేబర్ కోడ్‌లతో 44 చట్టాలు రద్దుబీ 12 గంటల పని దినం, హైర్ ఫైర్ స్వేచ్ఛ. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణలో 20,000 మంది ఉద్యోగాలు ప్రమాదంలో. ఉన్నవి.పుల్లా రెడ్డి.కార్మికుడు యంత్రం కాదు వర్గ శత్రువురాజ్య అణచివేత చట్టాల దుర్వినియోగం బుద్ధిజీవులు 7 సంవత్సరాలుగా జైలు. ఎన్‌కౌంటర్లు: 2024లో తెలంగాణలో . బూటకపు ఎన్ కౌంటర్లు మావోయిస్టులను హత్య. ఇది ఫాసిస్ట్ ధోరణి ప్రతిఘటనను అణచివేత ద్వారా నక్సలైజాన్ని అంతం చేయడం అసాధ్యం. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 1946-51: 4,000 గ్రామాలు విముక్తి.నక్సల్బరీ 1967: రైతు తిరుగుబాటు న్యూడెమొక్రసీ.ప్రస్తుతం: రాజకీయ-సాంస్కృతిక ప్రతిఘటన.పుల్లా రెడ్డి: "సాయుధ పోరాటం ఒక దశ మాత్రమే %-% విప్లవం ఒక ప్రక్రియ ఎరిన.పుస్తక ఆవిష్కరణ - పూర్తి పుస్తకం:- పుల్లా రెడ్డి రచనలు భూసమస్య,.వర్గపోరాటం, సిద్ధాంతం.ఉద్యమ అనుభవాల తెలంగాణ పోరాటం నుంచి నేటి ప్రతిఘటనల వరకు ఉంటుంది. అని అన్నారు.ఈ కార్యక్రమంలో దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న. ఐ ఎఫ్ టీ.యు. డివిజన్ కార్యదర్శి ఎస్.కె.సాజన్ . లాగా మల్లయ్య ఎస్. అజ్మ. అస్లాం కొమ్ము స్వామి. బిక్షం రాజు రాములు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం రోడ్‌లో మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా

**డివిజనల్ ప్రెసిడెంట్ ఎస్.కే. కాజా బాబా నేతృత్వంలో కార్మికుల భారీ నిరసన.**



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)

కొత్తగూడెం,సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో భద్రాచలం రోడ్ క్రూ లాబీలో సోమవారం డివిజనల్ ప్రెసిడెంట్ ఎస్.కే. ఖాజా బాబా ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ధర్నా చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరన్నింగ్ స్టాఫ్ సంక్షేమం, భద్రత, సిబ్బంది కొరత, ప్రమోషన్లు, రన్నింగ్ రూమ్‌లు, వర్కింగ్ కండిషన్‌లు వంటి అనేక కీలక సమస్యల పరిష్కారాన్ని యూనియన్ డిమాండ్ చేస్తుందని అన్నారు ముఖ్యంగా కె ఎం ఏ 25% పెంపు, రన్నింగ్ అలవెన్స్‌పై ఆదాయపన్ను మినహాయింపు, రాత్రి డ్యూటీల పరిమితి, ఖాళీల భర్తీ, మహిళా సిబ్బందికి సౌకర్యాలు, హ్యాండిక్యాప్డ్ సెక్షన్ల రివ్యూ వంటి డిమాండ్లను ఆయన తెలిపారు అమలు చేసే వరకు మా పోరాటం ఆగదు.అని ధృడంగా హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ పిలుపుమేరకు మరింత పెద్ద స్థాయి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోల వెంకటేశ్వర్లు బి పుల్లయ్య ఓం కుమార్ సంపత్ కే శ్రీనివాస్ పవన్ రాజశేఖర్ కే నాగేశ్వరరావు రన్నింగ్ స్టాఫ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## హెచ్.ఎం. శేగిరెడ్డి శ్రీనివాస రెడ్డి సేవలు చిరస్మణీయం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,నవంబర్ 17 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల కొండాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్ఎం శేగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి శాలువతో ఘనంగా సత్కరించిన కార్పొరేటర్.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ%ౌ% ప్రధానోపాధ్యాయులు శేగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయంగా గుర్తుండి పోతాయన్నారు.35 సంవత్సరాలు సుదీర్ఘ కాలంలో వెలకట్టలేని సేవలందించి,ఎలాంటి మచ్చ లేకుండా ఒక క్రమశిక్షణతో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దక్కించుకుని ఎలాంటి చెడ్డపేరు లేకుండా కృషి చేసినటువంటి వారికి,వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.వృత్తి ధర్మమే సమాజంలో గుర్తింపునిస్తుందని వారి శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.విద్యార్థులు ఆటపాటలతో అందరిని అలరించారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టీ యూ టీఎస్ రంగారెడ్డి అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, మండల పి ఆర్ టీ యూ అధ్యక్షులు హనుమంతు, అధ్యక్షులు రాఘవేందర్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి,కొండాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య,ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి,పి ఆర్ టీ యూ నాయకులు శివరాజ్,అనంత్ రెడ్డి, నాగయ్య,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అగ్రసేన్ టాలెంట్ కమిటీ బాలల దినోత్సవం






**హైదరాబాద్ : నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అగ్రసేన్ టాలెంట్ కమిటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది ?అగర్వాల్ సమాజ్, తెలంగాణ పరిధిలోని అగ్రసేన్ టాలెంట్ కమిటీ ద్వారా బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 16న బాలల పోటీ కార్యక్రమం నిర్వహించబడింది. అగర్వాల్ సమాజ్, తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా నాయకత్వంలో మరియు సంయుక్త మంత్రి డాక్టర్ సీమా జైన్ పర్యవేక్షణలో ఈ ఆకర్షణీయమైన కార్యక్రమం మొదటిసారిగా నిర్వహించబడింది. ఇందులో పెద్ద సంఖ్యలో పిల్లలు ఉత్సాహం చూపించారు మరియు చాలా తన్మయత్వంతో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు.?కార్యక్రమానికి అగర్వాల్ సమాజ్, తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షులు రూపేష్ అగర్వాల్, గౌరవ మంత్రి వికాస్ కేశన్, అగర్వాల్ సమాజ్ తెలంగాణ మాజీ అధ్యక్షులు మనీష్ అగర్వాల్ తదితరులు హాజరై తమ ఉనికితో పిల్లలలో ఉత్సాహాన్ని నింపారు మరియు పిల్లలకు వారి ఆశీస్సులు లభించాయి.కార్యక్రమ రూపకల్పనను వైస్ చైర్మన్ గీతా అగర్వాల్ తయారు చేశారు. అగ్రసేన్ టాలెంట్ కమిటీ చైర్మన్ నీనా అగర్వాల్, వైస్ చైర్మన్ రజనీ అగర్వాల్, ప్రీతి అగర్వాల్ అందరూ ఈ కార్యక్రమం యొక్క విజయం మరియు సిద్ధి కోసం తమ వంతు సహకారాన్ని అందించారు.?కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అధ్యక్షులు సురేష్ గుప్తా, విశిష్ట అతిథులుగా బజరంగ్ అగర్వాల్, కె పి అగర్వాల్ హాజరయ్యారు.?ఇది కాకుండా, శాఖల వాలంటీర్లు కీర్తి అగర్వాల్, ప్రియా అగర్వాల్, ప్రీతి అగర్వాల్, రజనీ గోయల్, కీర్తి అగర్వాల్ (జ్ఞాన్‌బాగ్ కాలనీ), ప్రీతి గోయల్, వర్షా అగర్వాల్, సునైనా నర్సరియా, శిల్పా ధానుకా ల అమూల్యమైన సహకారం లభించింది. అగర్వాల్ సమాజ్ తెలంగాణ కార్యాలయంలో పనిచేస్తున్న శీతల్ అగర్వాల్ మరియు సహచరులందరి సహకారం ఈ కార్యక్రమంలో ఉంది.?న్యాయనిర్ణేతల బృందంలో నీతి అగర్వాల్, సంతోష్ శర్మ, యోగితా అగర్వాల్, నీతూ అగర్వాల్ సంతాలియా, అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, సంయుక్త మంత్రి డాక్టర్ సీమా జైన్ కూడా ఉన్నారు. కార్యక్రమంలో డాక్టర్ స్వాతి గుప్తా తమ ఉనికితో అందరికీ కొత్త ప్రోత్సాహక సందేశాన్ని అందించారు. తొలుత కార్యక్రమంలో పిల్లల చేతనే మహారాజా అగ్రసేన్ పూజ మరియు దీప ప్రజ్వలన చేయించారు.?కార్యక్రమం యొక్క ముఖ్య ఆకర్షణ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన 'లోకల్ ఫర్ వోకల్' ఉద్యమం కింద పిల్లలను సిద్ధం చేయడం, ఎందుకంటే పిల్లలే మన దేశ భవిష్యత్ నిర్మాతలు. వారికి చిన్నప్పటి నుంచే దేశాభివృద్ధిలో పాలుపంచుకునే మరియు వారి సొంత సామర్థ్యాలను మెరుగుపరుచుకునే అవకాశాన్ని కల్పించడానికి విజయవంతమైన పారిశ్రామికవేత్తల నేపథ్యాన్ని సిద్ధం చేయడమే లక్ష్యం. దీనిని దృష్టిలో ఉంచుకుని పిల్లలు తయారుచేసిన ఫుడ్ స్టాల్స్ మరియు పిల్లలు తయారుచేసిన వస్తువులను స్టాల్స్‌లో విక్రయించే ప్రణాళిక చేయబడింది. ఇందులో బాలురు అలంకరించిన వివిధ స్టాల్స్ ఉన్నాయి, వాటిలో ఆహార పదార్థాలతో పాటు పిల్లలు తయారుచేసిన వస్తువులు అమ్ముడయ్యాయి. పిల్లలకు ఒక పారిశ్రామికవేత్తగా ఎలా మారవచ్చనే కొత్త అనుభవం లభించింది. పిల్లలు కొనుగోలు - అమ్మకం అనే కొత్త పాఠాన్ని నేర్చుకున్నారు.?అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు స్వయంగా విజయవంతమైన పారిశ్రామికవేత్త, ఆయన చాలా ఆసక్తిగా పిల్లల ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి వారి వస్తువులను కొనుగోలు చేశారు, మరియు అందరి మధ్య పంపిణీ చేశారు, దీనివల్ల పిల్లలకు చాలా ప్రోత్సాహం లభించింది, పిల్లల ఉత్సాహం మరియు చిరునవ్వు చూడదగినదిగా ఉంది.?ఇతర కార్యక్రమాలలో, వాద-వివాద పోటీ (విషయం - స్కూల్ క్యాంటీన్‌లో జంక్ ఫుడ్ అవసరమా?) మాన్సీ అగర్వాల్ ప్రథమ మరియు సమీక్ష అగర్వాల్ ద్వితీయ, క్రిష్ అగర్వాల్ విజేతలుగా నిలిచారు. ఇచ్చిన చిత్రంలో రంగులు నింపడంలో తాష్వి అగర్వాల్ ప్రథమ, దివ్యాంశ్ అగర్వాల్ తృతీయ, కనికా అగర్వాల్, సమృద్ధి అగర్వాల్, అయాన్ష్ అగర్వాల్ విజేతలుగా నిలిచారు. కళ మరియు పెయింటింగ్ పోటీ (విషయం- ప్రకృతిని కాపాడండి) - చంచల్ ధానుకా, జయేష్ అగర్వాల్, వేదాంత్ అగర్వాల్ విజేతలుగా నిలిచారు. గానంలో సంచిత్ బన్సల్ ద్వితీయ, నృత్య పోటీలో ఉదిత్ అగర్వాల్, పాలక్ అగర్వాల్ తదితరులు విజేతలుగా నిలిచారు. వాద్య సంగీతంలో అమిత్ సింఘల్, నిషికా అగర్వాల్ విజేతలుగా నిలిచారు. వ్యర్థ వస్తువుల ప్రయోగంలో పహల్ గడియా, అయాన్ష్ అగర్వాల్, సిద్ధి అగర్వాల్ విజేతలుగా నిలిచారు. పిల్లలను ప్రశంసా పత్రాలు, పతకాలు, జ్ఞాపికలు మరియు బహుమతులతో సత్కరించారు. 20 మంది పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు కూడా అందించబడ్డాయి.సంయుక్త మంత్రి డాక్టర్ సీమా జైన్ కార్యక్రమం ఆరంభం నుండి చివరి వరకు అందరికీ మార్గదర్శకత్వం చేశారు, దీని ఫలితంగా కార్యక్రమం అత్యంత ఘనంగా మరియు విజయవంతంగా ముగిసింది. అగర్వాల్ సమాజ్ చరిత్రలో ఇది ఒక మైలురాయిగా ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది. అతిథులు, న్యాయనిర్ణేతల బృందం, పదాధికారులు, కమిటీ అధ్యక్షులు, వాలంటీర్లను సత్కరించారు.?పిల్లలు దేశ భవిష్యత్తు, వారికి తమ ప్రతిభను వెలికితీయడానికి సాధ్యమైన అన్ని అవకాశాలను కల్పించాలి, తద్వారా వారు మన దేశాభివృద్ధిలో తమ అమూల్యమైన సహకారాన్ని అందించగలరు. మరియు అగ్రసేన్ టాలెంట్ కమిటీ ఇదే భావనతో కార్యక్రమాలను నిర్వహిస్తోంది, మరియు నిర్వహిస్తూనే ఉంటుంది, అన్ని వయసుల వారి కోసం ప్రణాళికలు సిద్ధం చేయబడుతున్నాయి

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ ఐక్యవేదిక నేత "భేరి"



**హైదరాబాద్, నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్నీ అందజేసి మరియు జన నాయకుడిగా మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని మరియు జన నాయకుడిగా జన సమస్యలను పరిష్కరిస్తూ, జననేతగా నిలవాలని అన్నారు. నవీన్ యాదవ్ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరిన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని అన్నారు. నవీన్ యాదవ్ ను ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది యాదవులు రాజ్యాధికారం దిశగా ముందడుగు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, సర్పంచుల పూర్వ వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్, యాదవ నాయకులు పాములేటి యాదవ్, కరీంనగర్ చిగుర్ల రాజు యాదవ్, అందిన కిరణ్ యాదవ్ మరియు యాదవులు పెద్ద ఎత్తున బీసీ నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## నాయకులగూడెంలో అక్షిత మండల మకళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించిన అధ్యక్షురాలు జే హరిత





భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్,, నాయకులగూడెంలో గ్రామపంచాయతీ భవనంలోకి అక్షిత మండల మకళా సమాఖ్య సంస్థని అధ్యక్షురాలుజే,హరిత సోమవారం ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాఘవాపురం, మాలబంజర, సీతంపేట్ల సీతంపేట బంజర, టూ ఇంక్లైన్ గరిచేపేట, సర్వారం, కోయిగూడెం. బేతంపుడి, జామ్లతండ, సింగభూపాతం, పాత అంజనాపురం, కొత్త ం అంజనాపురం 434 సంఘాలకు సమావేశాలకు ఇక్కడ నిర్వహిస్తామని తెలిపారు కొత్త సంఘాలను ఏర్పాటు చేసుకోవటం 18 సం? ల నుండి , 59. వరకు 60 సం? ల . -పైబడిన వారికి సంఘాలు ఏర్పాట చేస్తామని దివ్యాంగుల సంఘాలు , కిశోర బాలికల సంఘాలు (14సం?ల నుండి 18సం.లు) ఏర్పాటు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శ స్రవంతి, కోశాధికారి-టీ.. కావ్య, ఏపిఎం ఎన్ రాంబాబు, సీసీ లు సిహెచ్. భారతమ్మ, సిహెచ్ శిరీష కుమారి, ఎం ఎస్ ఏ బి దీప్తి, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, గ్రామ దీపికలు పాల్గొన్నారు

## విజయవంతంగా ముగిసిన 'ఎలిగెన్స్ కమ్యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ - సీజన్1

**ఎలిగెన్స్ కమ్యూనిటీ టోర్నమెంట్‌లో పవర్ స్ట్రైకర్స్ ఆధిపత్యం**

**ది ఎలైట్స్ ఆఫ్ ఎలిగెన్స్ ఘన పోరాటంతో ద్వితీయ స్థానం**





**పేట్ బషీరాబాద్, నవంబర్ 17, (వార్తాప్రభ) :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గుండ్ల పోచంపల్లి శ్రీకృష్ణ గ్రౌండ్స్ లో ఆదివారం జరిగిన 'ఎలిగెన్స్ కమ్యూనిటీ క్రికెట్ టోర్నమెంట్ %-% సీజన్ 1' ఘనంగా ముగిసింది. శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ క్రీడా పండుగలో మొత్తం ఆరు జట్లు పాల్గొని తమ నైపుణ్యంతో ప్రేక్షకులను అలరించాయి. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్లు:1.ది ఎలైట్స్ ఆఫ్ ఎలిగెన్స్, 2. మ్యాన్ వారియర్స్,3. ఎలిగెన్స్ వారియర్స్, 4. ఎలిగెన్స్ ఈగుల్స్,5. పవర్ స్ట్రైకర్స్, 6. ఫ్యూజన్ స్ట్రైకర్స్ ఉన్నాయి. ఈ సిరీస్ మొత్తం ఉత్కంఠభరిత ఆట తీరుతో సాగింది. ఇందులో పవర్ స్ట్రైకర్స్ జట్టు అద్భుతమైన ప్రతిభ ప్రదర్శనతో కప్‌ను కైవసం చేసుకుంది. ఈ జట్టులో ముఖ్యంగా ఆల్ రౌండర్ నరసింహ బౌలింగ్, బ్యాటింగ్ లో అద్భుతమైన ప్రదర్శనతో జట్టును విజయతీరాలకు చేర్చాడు. అదేవిధంగా బాలకృష్ణ నాయకత్వంలోని ఈ జట్టు ఫైనల్ మ్యాచ్‌లో దూకుడైన ఆటతీరుతో ప్రేక్షకుల మన్ననలు పొందింది. కష్టమైన పరిస్థితుల్లో దుర్గారావు అద్భుతమైన బ్యాటింగ్ చేసి ప్రేక్షకుల మనలను పొందాడు. అతను చేసిన పరుగులు జట్టుకు కీలకంగా మారాయి. ఇక ది ఎలైట్స్ ఆఫ్ ఎలిగెన్స్ జట్టు కూడా శ్రీకాంత్ పసుపులేటి నాయకత్వంలో శక్తివంతంగా పోరాడి రన్నరప్‌గా నిలిచింది. ప్రతి మ్యాచ్‌ను ఉత్కంఠభరితం చేసిన ఈ జట్టు ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఫైనల్ మ్యాచ్లో మొదటగా బ్యాటింగ్ చేసిన పవర్ స్ట్రైకర్స్ జట్టు నిర్ణీత 20 వార్లలో 7 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. టార్గెట్ చేదనలో ది ఎలైట్స్ ఆఫ్ ఎలిగెన్స్ జట్టు కేవలం 15.5 ఓవర్లలో 88 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి శ్రమించిన నిర్వాహకులకు, ముఖ్యంగా శ్రీనివాస్ యాదవ్‌కు, పాల్గొన్న జట్లు, అభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతలో ఏకతా భావాన్ని పెంపొందించడంతో పాటు ప్రతిభను వెలికితీసే వేదికగా నిలుస్తాయని నిర్వాహకులు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఈ క్రీడా మహోత్సవం క్రీడాభిమానులకు ఒక గుర్తుండిపోయే అనుభూతిని అందిస్తూ విజయవంతంగా ముగిసింది.


## ఇందిరా నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సిహెచ్.గిరిసాగర్ ఎన్నిక.



**కూకట్ పల్లి, నవంబర్ 17(వార్తా ప్రభ) :**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఇందిరా నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన సిహెచ్.గిరిసాగర్ విజయం సాధించారు.స్థానికంగా ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా కే.పరుశరాం విజయం సాధించారు. కోశాధికారిగా ఎమ్.చక్రవర్తి విజయం సాధించారు.ఈ సందర్భంగా ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కార్యవర్గ సభ్యులకు పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, శ్రేయోభిలాషులు ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలిపారు.ఎలక్షన్ కమిటీ వారు శుభాకాంక్షలు తెలిపి సర్టిఫికెట్ అందజేశారు.

# నిరక్షరాస్యుల పై బాధ్యతను విస్మరిస్తున్న పోలీసులు.

**మచిలీపట్నం నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిలకలపూడి పోలీసులు నిరక్షరాస్యులను ఇబ్బంది పెడుతున్నారు.మచిలీపట్నం టెంపుల్ కాలనీకి చెందిన ఒక మహిళ సోమవారం మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ కు తనకు జరిగిన అన్యాయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్ళింది. ఆ మహిళ నిరక్షరాస్యురాలు. తనకు జరిగిన అన్యాయాన్ని పోలీస్ స్టేషన్ లోని సిబ్బందికి తెలిపి ఫిర్యాదు వ్రాయవలసిందిగా కోరింది. దీనికి ఆ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఫిర్యాదు వ్రాయడానికి నిరాకరించారు. పైగా ఫిర్యాదును నువ్వే వ్రాసుకు రా లేకపోతే బయట ఎవరితోనైనా వ్రాయించు రావాలి అని మహిళకు తెలిపారు. ఆ మహిళ తను చదువుకోలేదని నిరక్షరాసిని అని చదవడం, వ్రాయడం తనకు రాదని స్టేషన్ పోలీస్ సిబ్బందికి తెలిపింది. దీనికి పోలీసులు ఫిర్యాదును మేము వ్రాయము అని బయట ఎవరితోనైనా వ్రాయించుకు రావాలని ఆమెకు తెగేసి చెప్పారు. దీనితో ఆ మహిళ పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరిని ఫిర్యాదు వ్రాయవాలసిందిగా



ప్రాధేయపడింది. దాదాపు మూడు గంటలు ఆమె ఫిర్యాదు వ్రాసి ఇవ్వకుండా పోలీస్ స్టేషన్లోనే ఉండిపోయింది. ఇటీవల కాలంలో నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో పోలీసులు తమ బాధ్యతలను మరిచి ప్రవర్తించటం బాధితులను ఆందోళనకు గురిచేస్తుంది. నిరక్షరాస్యులు పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు వ్రాయవలసిందిగా పోలీసులను కోరితే పోలీసులు బాధ్యత ప్రకారం ఫిర్యాదు వ్రాసి, చదివి వినిపించాలి. ఇది పోలీసుల యొక్క బాధ్యత. తరువాత ఫిర్యాదు పై బాధితులు సంతకం చేయాలి. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 173 ప్రకారం ఇది పోలీసులు తప్పనిసరిగా పాటించవలసిన బాధ్యత అని తెలియజేస్తోంది. అయితే దీనిని కొంతమంది పోలీసులు విస్మరిస్తున్నారు. నిరక్షరాస్యులైనా బాధితులు పోలీసులను ఫిర్యాదు వ్రాయమని కోరినా పోలీసులు ఫిర్యాదు వ్రాయకుండా బాధితులే వ్రాసుకురావాలి అని బాధ్యతారాహిత్యంగా సమాధానం చెప్పడం కొంతమంది బాధితులలో ఆందోళన కలిగిస్తోంది. దీనిపై నగర డి.ఎస్.పి సిహెచ్ రాజాను ఓ విలేఖరి వివరణ కోరగా, నిరక్షరాస్యులు పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఎడల (పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు చదవడం, వ్రాయడం రాని యెడల) పోలీసు సిబ్బంది బాధితులకు ఫిర్యాదు ను వ్రాసి బాధితులకు చదివి వినిపించి ఆ తరువాత బాధితురాలు వేలిముద్రను,సంతకం ను తీసుకునే విధంగా పోలీస్ సిబ్బందికి సూచిస్తామని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని అన్నారు.

## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "85" ఫిర్యాదులు.





**విజయవాడ పశ్చిమ నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి , "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 85 ఫిర్యాదులు అందాయి. భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. సోమవారం అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 32, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 5, కొట్లాటకు సంబంధించినవి 4, వివిధ మోసాలకు సంబంధించినవి 15, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి 10, దొంగతనాలకు సంబంధించి 1, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 18, మొత్తం 85 ఫిర్యాదులును స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి ఐ.పి.ఎస్., ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## ఇర్ఫాన్ పాషా కు ఏసిపి అభినందనలు




**ఇబ్రహీంపట్నం, నవంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇటీవల ఎడ్యుకేషన్ డే సందర్భంగా ముందు అకాడమీ వారు అందించిన రాష్ట్రస్థాయి జీవితకాల సాఫల్య అవార్డు గ్రహీత ఇర్ఫాన్ పాషా కు అభినందించారు వెస్ట్ జోన్ ఏసిపి దుర్గారావు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాషను శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో గురువు చూపించిన మార్గం వారి భవిష్యత్తుకు బాటలు వేస్తుందని, ప్రతి విద్యార్థి విజయం సాధించడం గురువు చేతిలోనే ఉంటుందని అలాంటి ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవం కలిగినది అని తెలిపారు. ఇర్ఫాన్ భాషా మాట్లాడుతూ ఎసిపి దుర్గారావు తనకు మార్గదర్శకులుగా నిలిచేవారని ఎన్నో సలహాలు సూచనలు ఇచ్చే వారిని ఆయన సూచనలతోనే సమాజసేవ సూచిస్తున్నట్లు తెలిపారు.

## వీ ఆర్ ఏ ల సమస్యలు పరిష్కరించండి

**ఆర్డీవో చైతన్యకు వీఆర్ఏ ల వినతి పత్రం**

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):** జిల్లా పరిధిలో పని చేస్తున్న వీఆర్ఎల సమస్యల ను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వీఆర్ఎల సంఘం జిల్లా సహాధ్యక్షులు మధుబాబు ఆధ్వర్యంలో జిల్లా ఆర్డీవో చైతన్య కు వినతిపత్రం సమర్పించారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని విఆర్ఎ లు కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వీఆర్ఎల సీనియారిటీ జాబితా ప్రకటించి వీఆర్ఎ లకు అటెండర్ వాచ్మెన్, డ్రైవర్లు, రికార్డు అసిస్టెంట్ ప్రమోషన్ కల్పించాలని ఎన్నో సంవత్సరాలుగా రు.10,500 జీతంతో కుటుంబ పోషణ భారంగా ఉందని ప్రభుత్వ కార్యక్రమాలలో అన్ని సంక్షేమ పథకాల అమలులో మా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. తప్పకుండా వారి సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చైతన్య హామీ ఇచ్చారు..



## మీకోసం అర్జీలు సకాలంలో పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పిజిఆర్ఎస్ మీకోసం అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, డీఆర్ఓ కే చంద్రశేఖరరావు, అదనపు ఎస్పీ కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవితో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మీకోసం కార్యక్రమంలో ప్రజలు సమర్పించే అర్జీలను పరిష్కరించే విధానం, వాటిని ఆన్లైన్లో సమర్పించే ప్రక్రియపై అధికారులకు అవగాహన కల్పిస్తూ.. దీనిపై ఎన్నో సార్లు అవగాహన కల్పించినప్పటికీ పదే పదే అవే తప్పులు పునరావృతం అవటం పట్ల నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన లేక చేసే తప్పులు వల్ల అర్జీలు రీఓపెన్ అవుతున్నాయని, అర్జీ ఎండార్స్మెంట్ చేసే విధానంపై సంబంధిత అధికారులు కిందిస్థాయి అధికారులకు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని సూచించారు. అర్జీదారు లబ్ధి పొందితే తప్ప సిటిజెన్ బెనిఫిట్ డ్ ఆప్షన్ ఎంచుకోవద్దని, సమస్య ప్రభుత్వ పరిధిలో ఉంటే గనుక అదే అంశాన్ని



అక్కడ తెలపాలని సూచించారు. వచ్చే సారి అవే తప్పులు పునరావృతం అయితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ క్రమంలో ఆయన, కొంతమంది అధికారులు తప్పుగా చేసిన కొన్ని ఆన్లైన్ అర్జీల ఎండార్స్మెంట్లను స్క్రీన్ పై చూపించి మరోసారి అవగాహన కలిగించారు. డిఆర్ఓ మాట్లాడుతూ ఐ గాట్ కర్మయోగి ఆన్లైన్ కోర్సులను పూర్తి చేయడంలో చాలా డిపార్ట్మెంట్లు వెనుకబడి ఉన్నాయని, త్వరితగతిన పూర్తి చేయించే విధంగా తమ సిబ్బందిని అప్రమత్తం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరకలు శాశ్వతం కాదు నిబద్ధతే శాశ్వతం

**● విసిరిన రాళ్లతోనే పునాదులు పేర్చి ● కొండపల్లి మున్సిపాలిటీ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత ● పన్నుల వసూళ్లలో రాష్ట్రంలోనే ప్రధమ స్థానం లో కొండపల్లి మున్సిపాలిటీ ● పాలకవర్గం ఏర్పడిన కొద్దికాలంలోనే గాడిలో పడిన కొండపల్లి ● కొండపల్లి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన పనితనానికి లభించిన కీర్తి**

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):**ఒడి దుడుకుల మధ్య సాగుతున్న కొండపల్లి మున్సిపాలిటీ అసలు గాడిలా పడుతుందా అన్న సమయంలో మహిళా అధికారి కమిషనర్ గా రమ్య కీర్తన బాధ్యతలు చేపట్టారు... అప్పటికే ముగ్గురు కమిషనర్లు పారిపోయిన ఘనత మున్సిపాలిటీ. మహిళ కదా ఈమె కూడా అదే దారిలో అనుకున్నారు... కానీ తన నిబద్ధత, వర్క్ ఎక్స్పీరియన్స్, క్యాప బులిటీని చూపిస్తూ మెట్టు మెట్టుగా అభివృద్ధివైపు కొండపల్లి మున్సిపాలిటీ నడిపించారు రమ్య కీర్తన. వసంత కృష్ణ ప్రసాద్ నమ్మకాన్ని నిజం చేస్తూ... పాలకవర్గం ఏర్పడిన తర్వాత చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు సహకారంతో నేడు రాష్ట్రంలోనే పన్నుల వసూళ్లలో అగ్రస్థానం కొండపల్లి మున్సిపాలిటీకి దక్కిందంటే అది తప్పకుండా అధికారుల పనితీరే అని చెప్పాలి. మున్సిపాలిటీ ప్రారంభంలో తప్పుల తడకగా ఉన్న పనులు, వసూళ్లు కానీ పన్నులు, చివరకు మొండి బకాయిలైన వీటిపిఎస్ పై అధికారుల నుండి సైతం ముక్కుపిండి పన్నులు వసూలు చేసే ఘనత సాధించారు మన కొండపల్లి మున్సిపాలిటీ అధికారులు. మున్సిపాలిటీ ని గాడిని పెట్టే క్రమంలో అనేక మరకలను




తట్టుకున్నారు, విసిరిన రాళ్ళను పునాదులుగా పేర్చారు... తమ పనితనం తో పని చేసుకుంటూ అభివృద్ధికి బాటలు వేశారు... పదవిలో అధికారులు ఈరోజు ఉండొచ్చు రేపు వెళ్ళవచ్చు కానీ వారు వేసిన బాటలు మాత్రం నాలుగు కాలాలు గుర్తుంది పోతాయి వారిని గుర్తు చేస్తూనే ఉంటాయి.

## అనుమతి లేని పార్కింగ్ పార్టీషన్ తొలగింపు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనుమతి లేనిదే భవనం, పార్కింగ్ పార్టీషన్లు, నిర్మించరాదని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్ అన్నారు. సోమవారం ఉదయం చీఫ్ సిటీ ప్లానర్ గారి ఆదేశాల మేరకు, కార్పొరేషన్ పరిధిలోని ఉన్న అనధికార నిర్మాణాలపై చర్యలు చేపట్టడం జరుగుతున్నది, ఈ ప్రక్రియలో కృష్ణాలంక లో ఉన్న నాయుడుపేట, భవానీపురం లో ఉన్న అనధికార పార్కింగ్ పార్టీషన్, పెంట్ హౌస్ గుర్తించి తొలగింపు చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ సందర్భంలో చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకోబడతాయని, విఎంసి టౌన్ ప్లానింగ్ బృందం నిరంతర పరిశీలన చేపట్టి, అనధికార నిర్మాణాలను గుర్తించి తొలగించే కార్యక్రమం కొనసాగిస్తోందని, కావున నగర ప్రజలు తమ నిర్మాణాలు అనుమతులతోనే చేపట్టవలెనని, లేనిపక్షంలో విధినిర్వహణ చర్యలు తప్పవని తెలిపారు.

## నకిలీ పత్రాలతో ఆస్తి కబ్జా యత్నం

***అసలు హక్కుదారులం మే మే***

***బాధితులు సరిత గోపాలకృష్ణ ఆవేదన***

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** తన పిత్రార్జితం ద్వారా సంక్రమించిన 3.68 ఎకరాలకు కొంతమంది నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కాజేయాలని చూస్తున్నారని పశ్చిమ ఇబ్రహీంపట్నానికి చెందిన బాధితులు కె.సరిత గోపాలకృష్ణ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నంలోని ఆమె పొలం వద్ద మీడియాతో మాట్లాడారు. పొలం నుంచి తమను బయటకు పంపి ఆ వ్యక్తులు స్వాధీనం చేసుకునేందుకు గతంలో హత్యాయత్నం చేశారని ఆరోపించారు. ఈ పొలం కోసం రౌడీషీటర్ల సాయంతో తన కుటుంబాన్ని హతమార్చాలని చూస్తున్నారని చెప్పారు. దీనిపై 2016లో న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కేసు పెండింగ్ లో ఉందన్నారు. హైకోర్టు, జిల్లా కోర్టు ఎలాంటి లావాదేవీలు జరపకూడదని స్టేలు కూడా ఇచ్చిందన్నారు. దీంతో ఆస్తి తమకు దక్కదని భావించిన వ్యక్తులు దురుద్దేశంతో ఇటీవల గుర్తు తెలియని




శవాన్ని తమ పొలంలో వేశారని ఆరోపించారు. ఆ వ్యక్తుల వల్ల తమ కుటుంబానికి ప్రాణ హాని ఉందని, పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు. తన కుటుంబానికి హాని జరిగితే వారు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ జోక్యం చేసుకుని దీనిపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నేత్రపర్వంగా సాయి బాబా మందిరం 23వ వార్షికోత్సవం

**సాయినాధుని దర్శించుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.**

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి) :**ఇబ్రహీంపట్నంలోని ఏ కాలనీ లో కొలువుదీరిన సాయినాధుడిని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సోమవారం దర్శించుకున్నారు. సాయిబాబా మందిరం 23వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. సాయిబాబా వారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నసం తర్పణ



కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పారిశ్రామిక వాడలో (ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్ ఏరియా) వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం ప్రతిష్ట జరిగి పాతిక సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం ఆలయంలో మహాకుంభాభిషేకం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు, మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు పుట్టినిల్లు కృష్ణాజిల్లా... డైరెక్టర్ టి రాజా బాబు.



**మచిలీపట్నం నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):** సినీ రంగానికి బుల్లితెరకు ఎందరో నటీనటులను అందించిన జిల్లాలలో కృష్ణా జిల్లాకు అగ్ర స్థానం ఉందని ప్రముఖ డైరెక్టర్ టి. రాజా బాబు అన్నారు. ఈటీవీ ద్వారా అనేక సంగీత సాహిత్య కార్యక్రమాలలో ఎస్పీ బాలసుబ్రమణ్యం తో కలిసి పాల్గొనడం తన అదృష్టమని రాజబాబు అన్నారు. సోమవారం మచిలీపట్నంలో సాహితిమిత్రులు సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ రాజబాబుకు జగన్నాధపురం లంకి శెట్టి కార్యాలయంలో జగన్నాధపురం లంకి శెట్టి కార్యాలయంలోసన్మానం చేశారు..ఎన్టీ రామారావు, ఏఎన్నార్, కైకాల సత్యనారాయణ వంటి మహోన్నత వ్యక్తుల అందించిన జిల్లా కృష్ణా జిల్లా అని, కూచిపూడి పుట్టిన జిల్లా అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. శారద కళా నికేతన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అనేక సంగీత సాహిత్య నాటక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ రాజాబాబు తెలియజేశారు. రాజా బాబు ని సన్మానించిన కార్యక్రమంలో ప్రముఖ నృత్య అధ్యాపకులు వై. పూర్ణచంద్రరావు, మచిలీపట్నం కళాకారుల సంక్షేమ సంఘం కార్యదర్శి తూమాటి రాజేశ్వరరావు, వాణి స్వీట్స్ అధినేత పల్లపోతు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ మెచ్యూర్ శిశువుల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి-జిల్లా కలెక్టరు



**మచిలీపట్నం నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరల్డ్ ప్రీ మెచ్యూర్ డే %–% 17 నవంబర్ 2025 (అకాల శిశువు / ముందస్తు శిశువు) సందర్భంగా కలెక్టర్ చేతులతో మీదుగా బ్యానర్ ఆవిష్కరణ చేసి, పోస్టర్ల విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ మాట్లాడుతూ, ప్రీటెర్మ్ జననాలు ప్రపంచవ్యాప్తంగా శిశు మరణాలు ప్రధాన కారణమని, ప్రీమ్యాచ్యూర్ శిశువుల ఆరోగ్య సమస్యలు, సమయానికి చికిత్స ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంచడం అత్యవసరమని పేర్కొన్నారు. ప్రపంచ గణాంకాల ప్రకారం:ప్రతి సంవత్సరం దాదాపు 15 మిలియన్ శిశువులు అకాల ప్రసవం ద్వారా జన్మిస్తున్నారు. ప్రీమ్యాచ్యూర్ సమస్యల కారణంగా ప్రతీ సంవత్సరం సుమారు 1 మిలియన్ మరణాలు సంభవిస్తున్నాయి. ఈ సంవత్సరం థీమ్ "క్రయింగ్ ఫర్ ద స్మాలెస్ట్" అంటూ చిన్నారుల సంరక్షణ ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది. అకాల శిశువుల జీవన శాతం పెంచడానికి సమయానికి చికిత్స, సమర్థమైన నీయాటికల్ కేర్, మదర్ కేర్ (కే ఎం సి), హై%–%రిస్క్ గర్భిణుల స్క్రీనింగ్ వంటి సేవలను బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో బోయళ్ళ అన్న ప్రసాద వితరణ



**కనిగిరి నవంబర్ 17 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో సోమవారం సి ఎస్ పురం తెలుగుదేశం పార్టీ నాయకులు, సిఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి, ధర్మపత్ని శ్రీమతి స్వర్గీయ సావిత్రి, కుమారులు వెంకట సాయి విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట శివ సాయి కుమార్ రెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి అక్కయ్య మహాలక్ష్మమ్మ లు అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, వెంకటేశ్వర స్వాములకు, ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోయిళ్ళ నారాయణరెడ్డి కి స్వామివారి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం గౌరవ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, చైర్మన్లు గుత్తి వెంకట రాజ, కావిటి వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా నవంబర్ 17వ తేదీ బోయిళ్ళ నారాయణరెడ్డి కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండా నరసింహులు, వరి కూటి నరసింహస్వామి, తోట రవి, నీరు కట్టు నాయబ్ రసూల్, కంబాల రోశయ్య స్వామి, ఓగూరి నరసింహారావు, మాల ధారణ స్వాములందరు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా సైబర్ సురక్షా కార్యక్రమం.

**సరికొత్త కార్యక్రమానికి నాంది వేసిన నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.**





**విజయవాడ పశ్చిమ నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ మొదలైన నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలలో మరో ముందడుగు వేస్తూ బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, ప్రజల్లో అవగాహన తీసుకు వచ్చే విధంగా సైబర్ సురక్షా అనే సరికొత్త కార్యక్రమానికి నాంది వేశారు. సైబర్ సురక్షా పేరుతో నెలరోజుల పాటు ప్రజల్లో అవగాహన కోసం వివిధ కార్యక్రమాలు. ఈ సందర్భంగా సోమవారం పోలీసు కమిషనర్ వారి కార్యాలయం లో పోలీసు అధికారులకు మరియు సైబర్ చట్టలపై తర్ఫీదు పొందిన సిబ్బంది కి వారు సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ మొదలైన నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు ఏవిధంగా అవగాహన కల్పించాలనే విషయం గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలో సైబర్ చట్టలపై తర్ఫీదు పొందిన 227 మంది సిబ్బంది నగరంలో ఉన్న 227 బ్యాంకులకు వెళ్ళి ఆ బ్యాంకులోని అధికారులతో కలిసి బ్యాంకుకు వచ్చే ఖాతాదారులకు సైబర్ నేరాలు డిజిటల్ అరెస్టు లపై అవగాహన కల్పించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,...... పోలీసు కమిషనరేట్ వినూత్న కార్యక్రమాలతో ప్రజల్లో ఒక చైతన్యం తీసుకువచ్చి సురక్ష అనే కాన్సెప్ట్ తో ముందుకు వచ్చాము దీనిలో ఎన్.టి.ఆర్ పోలీసు కమిషనరేట్ లో కమ్మునిటీని ఇన్ వాల్వ్ చేసి వారి సహాయ సహకారాలతో దాదాపు 10 వేల కెమెరాలను ఏర్పాటు చేశాము, అదేవిధంగా సురక్షా డివైన్ అని ప్రతి దేవాలయం, ప్రతి చర్చ్ మరియు ప్రతి మసీదులో కూడా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు ఒక నేరం జరిగితే నేరస్థుడు కనీసం నాలుగు సి.సి.కెమెరాలలో అతని కదలికలను ఉండేటట్లు పోలీసు కమిషనరేట్ ఉందంటే మనం గర్వంగా చెప్పుకునే అవసరం ఉంది. మన చర్యలవలన 30 నుండి 40 శాతం క్రైమ్ రేట్ తగ్గింది. అదేవిధంగా ఎన్నడూ లేని విధంగా 80 శాతం రికవరీ ముందు ఉన్నాము. అదేవిధంగా ప్రమాదవశాత్తూ మరణాలలో గత సంవత్సరంతో పోలిస్తే ఈ రోజుకు 92 మరణాలను తగ్గించగలిగాము. ఒక వైపున క్రైమ్ ప్రివెన్షన్, మరో వైపున క్రైమ్ నేరాలను చేధించడం, మరొక వైపున ప్రమాదవశాత్తూ మరణాలు మరో వైపున మహిళల భద్రత మీద కొన్ని అవగాహనా కార్యక్రమాలు చేస్తున్నామని సి పి వివరించారు.పది వేల సీసీ కెమెరాలు డాష్ బోర్డులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాలు వివిధ రూపాలలో జరుగుతున్నాయి, పోలీసు పరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. నేరగాళ్లు కొత్త ఎత్తులు వేస్తున్నారు, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వారి కదలికలపై దృష్టి పెట్టి దొంగలను పట్టుకుంటున్నాం, చైన్ స్నాచర్స్, బైట్ దొంగలు, గంజాయికి బానిసలుగా మారి చేస్తున్నట్లు గుర్తించాం, ఎప్పటికప్పుడు సిబ్బందికి వీటిపై అవగాహన కల్గిస్తూ చురుకుగా పని చేసేలా చేస్తున్నాం, నేడు సైబర్ క్రైం పెను సవాల్ గా మారింది. దీనిపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది, ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళితేనే. అటువంటి క్రైం ను నిరోధించే అవకాశం ఉంటుంది.బ్యాంకర్స్ తో అనేక సార్లు సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరగాళ్లు కరెంటు ఎకౌంట్లు ఏర్పాటుచేసి మోసాలకు పాల్పడుతున్నాడని వివరించాం, సేవింగ్స్ ఎకౌంట్ నుంచి కరెంటు ఎకౌంట్ గా మార్చే ప్రతి ఖాతాను తప్పకుండా పరిశీలించాలని చెప్పాం, ఫాం ప్లేట్ లు కూడా ముద్రించి.. వారితో చదివించి.. వారిలో అవగాహన తీసుకు వచ్చాం, అక్కడక్కడకా కొంతమంది బ్యాంకర్ల సిబ్బంది నిర్లక్ష్యంతో నేరాలు జరుగుతున్నాయి, డిజిటల్ అరెస్టులు చాలా వరకు నిరోధించగలిగామని.. యన్టీఆర్ జిల్లా పోలీసులుగా గొప్పగా చెబుతున్నాం,సైబర్ ఫ్రాస్టర్స్ ను కచ్చితంగా కట్టడి చేయాల్సిన అవసరం ఉంది, పోలీసుపరంగా తీసుకునే చర్యలకు... వారు ఎటువైపు నుంచి కూడా తప్పించుకోకూడదు, జీరో టాల్ రెన్స్ టురీ క్రైం, సైబర్ క్రైం అని సీఎం చెబుతుంటారు.. ఎటువంటి పరిస్థితులలో డిజిటల్ అరెస్టులు జరగకూడదు, నెల రోజుల పాటు సైబర్ సురక్షా అనే కార్యక్రమం తీసుకుని.. ప్రారంభిస్తున్నాం.227 బ్యాంకులలో అవగాహన తీసుకు వచ్చేందుకు 227 టీం లు రేపటి నుంచి బాంకు ఉద్యోగులు, ఖాతాదారుల్లో మార్పు తీసుకు వస్తాం, ఉన్నతస్థాయిలో దీనిపై సమావేశం కూడా ఏర్పాటు చేసి ప్రణాళికలు సిద్దం చేశాం, ఒక చిన్న అప్లికేషన్ కూడా రూపొందించాం.. దీనిని చదివితే ప్రతి ఒక్కరికీ అర్థం అవుతుంది, ఇన్విస్టిమెంట్ మోసాలు కూడా బాగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తుంది, అపరిచిత వ్యక్తులు ఆసక్తికరంగా చేసే ప్రకటనలు నమ్మి లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్నారు, ఈ ఇన్విస్టిమెంట్ ఫ్రాడ్స్ నివారణకు పెద్ద యుద్దమే చేయల్సి ఉంటుంది, వీటిని నివారించేందుకు ఎలా ముందుకు సాగాలనే దానిపై ఆలోచన చేస్తున్నాం, ప్రాపర్టీ క్రైం నిరోధించడంలో పై చేయి సాధించినా.. వైట్ కాలర్ క్రైం, సైబర్ క్రైం లను నిరోధించాల్సి ఉంది, ఇందులో మా పోలీసు సిబ్బందికి కూడా అన్ని విధాలా శిక్షణ ఇస్తున్నాం, సైబర్ క్రిమినల్స్ కు తప్పకుండా ముక్కుతాడు వేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కాల్ సెంటర్ అరాచకాలపై దృష్టి పెడతాం, సైబర్ సురక్ష అనే స్లోగన్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లి.. సైబర్ నేరగాళ్ల ఆట కట్టిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్., సైబర్ క్రైమ్ డి.సి.పి. శ్రీమతి కృష్ణ ప్రసన్న , రూరల్ డి.సి.పి. బి.లక్ష్మి నారాయణ , ఇన్స్పెక్టర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ

**సొసైటీలో ఎల్లవేళలా యూరియా అందుబాటులో ఉంది....సొసైటీ అధ్యక్షులు బూదళ్ళ వీర రాఘవరెడ్డి**



**చేజర్ల నవంబర్ 17 (వార్తాప్రభ)** మండల సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం మండల సొసైటీ అధ్యక్షులు బూదళ్ళ వీర రాఘవ రెడ్డి రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ఎంతో మేలు చేస్తుందని అలాగే రైతులకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు.రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో యూరియా ఎల్లప్పుడూ అందుబాటులో ఉందని తెలిపారు.సొసైటీలో యూరియా ఎప్పుడూ అందుబాటు లో ఉంటుందని ఎకరాకు ఒకటి చొప్పున మూడు దఫాలుగా మూడు యూరియా కట్టలు పంపిణీ చేస్తున్నామని ప్రతి రైతు కార్డు తీసుకుని సొసైటీకి వస్తే సొసైటీలో ఎల్లవేళలా యూరియా అందుబాటులో ఉంటుందని వారు రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేజర్ల మండలం మాజీ మండల అధ్యక్షులు రావి పెంచల రెడ్డి మండల వ్యవసాయ శాఖ అధికారి హిమబిందు అలాగే మండల బిజెపి జిల్లా బిజెపి నాయకులు పాల్గొనడం జరిగినది.

# ఇంటి పన్నుల వసూళ్లలో కొండపల్లి మున్సిపాలిటీ అగ్రస్థానం



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇంటి పన్నుల వసూళ్ల ల్లో కొండపల్లి మునిసిపాలిటీ రాష్ట్రం లోనే ప్రథమ స్థానంలో నిలిచిందని కొండపల్లి మునిసిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన తెలిపారు. మునిసిపాలిటీలో మొత్తం అసెస్మెంట్లు 15,175కు గాను మూడు క్వార్టర్లపై సుమారు రూ.8కోట్లు ఇంటి పన్నులు వసూలు చేయాల్సి ఉండగా, ఇప్పటికి మునిసిపల్ అధికారులు రూ.4.75కోట్లు వసూలు చేసినట్లు పేర్కొ న్నారు. ఈ ఏడాది రెవెన్యూ వసూళ్లు సమయం మార్చి 31వరకు ఉన్నందున పూర్తిస్థాయి ఇంటి పన్నులు వసూలు చేసి మరలా మొదటి స్థానాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. సహ ఉద్యోగులు అందరి సహకారంతో ఈ ఘనతను సాధించామని, కొండపల్లి మున్సిపాలిటీ పూర్తి అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# మొంథాతుఫాన్ లో చెట్టు పడి ధ్వంసమైన పాఠశాలను సందర్శించిన ఎంపీపీ రామిశెట్టి



**ముదినేపల్లి నవంబర్ 17 (వార్తా ప్రభ)** ముదినేపల్లి మండలం, పెదకామనపూడి (తూర్పుపాకాల) గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో శిథిలావస్థకు చేరిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ ఈ రోజు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తుఫాన్ తీవ్రత కారణంగా పాఠశాల భవనం పై చెట్టు కూలి పూర్తిగా ధ్వంసం అయిందని విచారం వ్యక్తం చేశారు. విద్యార్థుల బోధన కార్యక్రమాలు అంతరాయం కలగకుండా,పక్కనే ఉన్న కమ్యూనిటీ హాల్‌లో తాత్కాలికంగా క్లాసులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కమ్యూనిటీ హాల్ మరమ్మతుల కోసం మండల పరిషత్ నిధులు కేటాయించినట్లు కూడా చెప్పారు.పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థలోకి వెళ్లడంతో పాటు టాయిలెట్స్, గదులు పూర్తిగా ధ్వంసమైన పరిస్థితిని ఎంపీపీ సత్యనారాయణ ప్రత్యక్షంగా పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల స్థానంలో కొత్త భవనం నిర్మాణం చేపట్టేలా సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. రామకృష్ణ, ఏఈఊమొ. సాదిక్ పాషా, గ్రామ సర్పంచ్ సైదాల శ్రీను, ఎంపీటీసీ సభ్యులు పల్లి శ్రీధర్, ఉపాధ్యాయులు,, షేక్ ఇమామ్, గ్రామ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు మండల విద్యా శాఖ అధికారిగా వెంకయ్య



**పెనుగంచిప్రోలు, నవంబర్ 17( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండల విద్యా శాఖ అధికారి -1( ఇంచార్జ్ ) గా సోమవారం వెంకయ్య భాద్యాత లు స్వీకరించారు, ఎం ఈ ఓ -2 రవీంద్ర నాయక్ సిబ్బంది సాధారంగా స్వాగ తం పలికారు. ఎం ఈ ఓ -1 గా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు వారు అభినందనలు తెలియజేశారు ప్రస్తుతం వీరులపా డు మండలం విద్యాశాఖ అధికారిగా నిధులు నిర్వహిస్తూ న్నారు.. పెనుగంచిప్రోలు మండలం లోని ఉపాధ్యాయులు వెంకయ్య కు అభినందనలు తెలుపుతున్నారు..

# పలువురు అన్నదానం కు 20 వేలు విరాళం





**పెనుగంచిప్రోలు, నవంబర్ 17( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగు అన్నదానం కు తెలంగాణ రాష్ట్రం లోని ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పల్లిపాడు గ్రామ వాస్తవ్యులు ధనేకుల అన్వేష్ కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 10,116 రూపాయలు విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు, అలాగే ఖమ్మం పట్టనానికి చెందిన చల్లగాని వెంకటేశ్వర్లు పద్మావతి దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకునీ ఆలయం లో జరుగు అన్నదానం కు 10 వేల రూపాయలు విరాళం గా అందజేశారు. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దల కృష్ణమోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేశారు..

# అన్నదానంకు 50 వేల 116/ రూపాయలు విరాళం.




**పెనుగంచిప్రోలు, నవంబర్ 17( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామ వాస్తవ్యులు కందుల ముఖేష్ కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 50,116 /రూపాయలు విరాళముగా ఆలయ అధికారులకు సోమవారం అందజేశారు. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, శశికపూర్లు ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేశారు...

# కబడ్డీలో జిల్లా పోటీలకు సెలెక్ట్ అయిన తంగిరాల సౌజన్య



**మార్కాపురం, నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగినటువంటి డివిజన్ స్థాయి కబడ్డీ సెలక్షన్స్ లో 17 సంవత్సరాల లోపు బాలికల విభాగం కబడ్డీ లో తంగిరాల సౌజన్య జిల్లాకు సెలెక్ట్ అయిందని పాఠశాల హెచ్ఎం శ్రీదేవి, ఫిజికల్ డైరెక్టర్ పిన్నిక జాహ్నవి ప్రియ, పిఈటి రోహిణి తెలియజేశారు. త్వరలో జిల్లా స్థాయిలో జరగనున్నటువంటి కబడ్డీ సెలక్షన్స్ లో పాల్గొని తమ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేదల సొంత ఇంటి కలను నెరవేర్చుతున్న కూటమి ప్రభుత్వం -ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**పెనుగంచిప్రోలు, నవంబర్ 17( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామంలో పీఎం అవాస్ యోజన (పీఎం ఏ వై) 2.0 పథకం కింద పెనుగంచిప్రోలు టౌన్ కి మంజూరైన 59 గృహాల నియామక పత్రాలను లబ్ధిదారులకు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అందజేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పేదవాడి కళ్లలో ఆనందం కనిపించాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పెనుగంచిప్రోలు గ్రామంలో 59 ఇళ్లను మంజూరు చేయించడం పేదల సంక్షేమానికి ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటు అన్నారు.గృహ నిర్మాణానికి అందించే ఆర్థిక సహాయం,కేంద్ర ప్రభుత్వం: రూ.1,50,000రాష్ట్ర ప్రభుత్వం: రూ.1,00,000ఎంజిఎన్ఆర్ఇజిఎ ద్వారా: రూ.27,000 (స్వయంగా ఇల్లు కట్టుకునే వారికి) ఎస్బిఎం%-%ఐ హెచ్ ఐ హెచ్ ఎస్ ద్వారా: రూ.12,000 (దొడ్ల నిర్మాణానికి) పేదల కోసం ప్రభుత్వం ఇంత పెద్ద స్థాయిలో అందిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇంకా ఎవరికైనా స్వంత ఇంటి కల నెరవేర్చుకోవాలనుకుంటే, అవసరమైన పత్రాలతో అర్జీ పెట్టుకొని కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఈ ప్రయోజనాలను పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, పెనుగంచిప్రోలు సొసైటీ చైర్మన్ కర్ల వెంకటనారాయణ,మాజీ ఎం పిపి వేగినేటి గోపాలకృష్ణ,మాజీ జెడ్ పి టి సి గజ్జి కృష్ణమూర్తి,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, కొత్తపల్లి సతీష్ కు మార్, చుంచు రమేష్, నల్లపునేని కొండ, నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు,శ్రీ తిరుపతమ్మ ఆలయ మాజీ చైర్మన్ కాకాని శ్రీనివాసరావు, ముండ్లపాటి ప్రసాదరావు మాస్టారు, మహమ్మద్ ఆజాద్, బీసీ విభాగం జిల్లా కార్యదర్శి కొలిపాక బ్రహ్మం, కాకాని బ్రహ్మం, ముళ్ళ పాటి .ప్రభాకర్, మాదినేని వెంకటరావు,మండల సమైఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ మహిళా విభాగం అధ్యక్షురా లు,కల్లూరి శ్రీవాణి, జనసేన నాయకులు విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్ట్ తుని కి పాటి శివా. టీడీపీ నాయకులు నల్లమోలు రాంప్రసాద్, నూతలపాటి కృష్ణ, ముండ్లపాటి రాము, పెనుగొండ రామారావు, కంభం చిరంజీవి, కోట జాన్సన్.దొడ్ల కొండ, గజ్జి శివ, గుగులోతు రమేష్ మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


# వైభవోపేతంగా శ్రీ వేణు తల కాటమరాజు గంగాభవాని దేవతల ఆలయం వద్ద యాదవ కార్తీక వనభోజనం మహోత్సవం





**మార్కాపురం, నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యాదవ కార్తీక వనభోజనం మహోత్సవ కార్యక్రమం శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయం వద్ద వైభవపేతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ అధ్యక్షత వహించగా, కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ ఆధ్వర్యంలో పూజారికాలు నిర్వహించి, వచ్చినటువంటి భక్తులకు గౌరవం ఇవ్వడం జరిగింది. ఆలయ కమిటీ మరియు ప్రకాశం జిల్లా యాదవ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు సిరిపురం వెంకట్రావు యాదవ్ సామూహికంగా నిర్వహించినటువంటి ఈ కార్తీక వనభోజనం మహోత్సవానికి కమిటీ వారి ఆహ్వానం మేరకు విచ్చేసినటువంటి ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కాటమరాజు దేవస్థాన అభివృద్ధి కారకులు అయినటువంటి గూడూరు ఎలక్షన్ బాబు ఈ సందర్భంగా ఆలయ కమిటీ తనకు చేసిన సన్మానం గురించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో తనను కలిసినటువంటి కమిటీ సభ్యుల యొక్క కోరిక మేరకు సుమారు పది లక్షల రూపాయలు వేయడంతో ఆలయ పరిసరాలు మొత్తం విద్యుత్ స్తంభాలు లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.తాను ఆరోజు తన వద్దకు వచ్చినటువంటి బృందాన్ని ఉద్దేశించి చెప్పిన విధంగా త్వరలో రానున్న శ్రీ వేణుతల కాటంరాజు తిరుణాల సందర్భంగా 18 లక్షలు విలువైనటువంటి ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోరు ఏర్పాటు చేస్తానని, అదేవిధంగా సెల్ఫోన్ సిగ్నల్ వ్యవస్థను తీసుకురావడానికి కేంద్ర మంత్రివర్యులతో సంప్రదింపులు జరుపుతున్నారని, ఒంగోలు ఎంపీ సహకారంతో ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఉచితంగా శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. తాను వెలి గండ్ల ప్రాంతం నుంచి వచ్చానని, తమ ప్రాంతంలో ఉన్నటువంటి కాటంరాజు దేవస్థానాన్ని ప్రతి సంవత్సరం తాము వెళ్లి పూజలు చేసుకుంటామని తమ ప్రాంతంలో ఉన్నటువంటి యాదవ సోదరులతో కలిసి మేము జీవిస్తామనీ తెలియజేశారు. యాదవుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ కాటమరాజు గంగమ్మ దేవతలను అన్ని వర్గాల వారు కొలుస్తారని, నాలాంటి భక్తులు అనేకమంది దేవాలయానికి వస్తారని, ప్రతి సంవత్సరం ఈ దేవాలయం అభివృద్ధి దినదినాభివృద్ధి చెందేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా యాదవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎలక్షన్ బాబుకు ఘన సన్మానం జరిగింది. ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్, ప్రకాశం జిల్లా యాదవ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు సిరిపురం వెంకట్రావు యాదవ్ మాట్లాడుతూ మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయబోతున్నటువంటి తరుణంలో యాదవుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ కాటమరాజు జిల్లాగా ఈ జిల్లాకు నామకరణం చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. జిల్లావ్యాప్తంగా అధిక సంఖ్యలో ఉన్నటువంటి యాదవులను ఓటు బ్యాంకుగా చూసే రాజకీయ పార్టీలు ఆ పద్ధతిని మానుకొని వారి యొక్క రాజకీయ సాంఘిక ఆర్థిక ఎదుగుదల కోసం పాటుపడాలని మనవి చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ మాట్లాడుతూ ఆలయాన్ని కోట్లాది రూపాయల ఖర్చుతో పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేసేందుకు అందరూ సహకరించాలని జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా కాటమరాజు భక్తులు విరివిగా తిర్నాలకు వస్తున్నటువంటి తెలంగాణ తమిళనాడు కర్ణాటక ప్రాంతాల వారిని కూడా సంప్రదించి నవ్వుతో అనుభవిషత్తు అన్నట్టుగా యాదవుల ఆరాధ్య దైవమైనటువంటి కాటమరాజు నాలుయాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ కార్పొరేటర్ ఒంగోలు కటారి శంకర్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో “యాదవ భవన్” ఏర్పాటు చేసుకోవాల్సినటువంటి పరిస్థితులు ఉన్నాయని, అదేవిధంగా కాటమరాజు ఆలయ అభివృద్ధికి పూర్తిస్థాయిలో తమ ప్రాంతం నుంచి ఆర్థిక సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు. రాష్ట్ర హైకోర్టు న్యాయవాది ఎన్వి రమణ యాదవ్ మాట్లాడుతూ 1999 నుండి రాష్ట్రవ్యాప్తంగా కాటంరాజు చరిత్రను తెలియపరిచే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు గౌరవ అధ్యక్షులు పల్లెబోయిన వెంకట్ రాజు యాదవ్ మాట్లాడుతూ తన హయాంలోనే ఆలయ పురోభివృద్ధికి ప్రయత్నం చేశానని సమయం కలిసి రాకపోవడంతో అది వాయిదా పడిందని ఈ కొత్త కమిటీ ఆధ్వర్యంలో కాటంరాజు ఆలయాన్ని పూర్తిస్థాయిలో నిర్మించేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు నడుద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర డైరెక్టర్ కాకర్ల శ్రీనివాస్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు గురు ప్రసాద్ యాదవ్ ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్ అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్ పాముల ఆర్మీ బాలరాజు యాదవ్ బోడి గొర్ల గాలయ్య యాదవ్ మార్కాపురం మున్సిపల్ కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాముల పోత్రాజు పెద్దిరాజు యాదవ్ శ్రీకృష్ణ గొర్రెల మండి బాధ్యులు ఐలయ్య యాదవ్ మేకల సత్యం యాదవ్ శ్రీకృష్ణ యాదవ సేవా సమితి మార్కాపురం అడగా రాజగోపాల్ యాదవ్ బండ్లమూడి రాజగోపాల్ యాదవ్ మరియు గిద్దలూరు మాజీ ఎంఈఓ జింక వెంకటేశ్వర్లు యాదవ్ కొత్తకోట పోలయ్య యాదవ్ మొర్రి పిచ్చయ్య యాదవ్ బుర్ర నాగభూషణం యాదవ్ ఈర్ల ఎర్రయ్య యాదవ్ మార్కాపురం తాళ్ల అల్లూరి కుమారి యాదవ్ నాగం వెంకటేష్ యాదవ్ రాగాల ఈశ్వర్ కుమార్ యాదవ్ గంగుల ఎల్లయ్య యాదవ్ యానా వెంకటేశ్వర్లు యాదవ్ , గొర్రెల మండి సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి కీ 5 లక్షల 25 వేలు విరాళం



**పెనుగంచిప్రోలు, నవంబర్ 17 ( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు లో ఉన్న మన గుడి “ఓం నమో భగవతేవాసుదేవాయ”శ్రీశ్రీశ్రీరుక్మిణీ,సత్యభామా సమేతశ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం అభివృద్ధికి సోమవారం మల్లెబోయిన గురునాథం,నాగ పద్మావతి దంపతుల సహకారంతో వారి స్నేహితులు పాల్లి అప్పారావు కుమారుడు పాల్ళి కల్యాణ శ్రీనివాసరావు,సుధా దంపతులు ( యూఎస్ఏ)వారు రూ. 5,25,000/- విరాళంగా సమర్పించినారు.ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్త కొమరగిరి రఘురామారావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గజ్జి కృష్ణమూర్తి, కాకాని శ్రీనివాసరావు, రేగండ్ల రవికుమార్ మరియు కర్ల వెంకటనారాయణ, నలుమోలు శివరామ ప్రసాద్ (పెద్దబ్బాయ్) , కొల్లా రఘురామయ్య, కట్టా సత్యం వేమూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.విరాళం ఇచ్చిన దంపతులకు వాళ్ళ కుటుంబాలకు శ్రీ వేణు గోపాల స్వామి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని అభివృద్ధి కమిటీ కోరుకుంటుంది...

# కృష్ణానదిపై రూ.1,083 కోట్లతో 'ఐకానిక్ వంతెన'

## భూ సేకరణ, టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో త్వరలో పనులు ప్రారంభం

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ కృష్ణానదిపై ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మాణానికి చకచకా అడుగులు పడుతున్నాయి. భూ సేకరణ, టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ సమీపంలోని సోమశిల నుంచి నంద్యాల జిల్లాలోని సిద్ధేశ్వరం గుట్టల మధ్య ఈ వంతెన నిర్మించనున్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి పనులు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాజధాని అమరావతి అనుసంధానతలో ముఖ్యమైన ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మాణం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ వంతెన డిజైన్‌ను సీఎం చంద్రబాబు ఇప్పటికే ఖరారు చేశారు. ఇటీవల నాలుగు నమూనాలను సీఆర్డీఏ వెబ్‌సైట్‌లో ప్రజల నుంచి ఓటింగ్‌కు పెట్టారు. అన్నింటి కంటే ఎక్కువగా దాదాపు 14,000 వరకూ రెండో ఆప్షన్‌కు ఓట్లు పడ్డాయి. దీని వైపే చంద్రబాబు కూడా మొగ్గు చూపారు. ఇందుకనుగుణంగా డీపీఆర్ కూడా సిద్ధమయినట్లు తెలుస్తోంది.

**రూ.1,083 కోట్ల అంచనా వ్యయం :** కల్వకుర్తి-జమ్మలమడుగు 167కే జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఐకానిక్ వంతెన నిర్మాణ పనులను మూడో ప్యాకేజీ కింద చేపట్టనున్నారు. రూ.1,083 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల్లో భాగంగా రెండు రాష్ట్రంలో 13 కి.మీల పొడవునా రూ.460 కోట్లతో అప్రోచ్ రోడ్డు పనులు చేపట్టనున్నారు. ఇప్పటికే కల్వకుర్తి నుంచి సోమశిల వరకు శరవేగంగా పనులు జరుగుతున్నాయి. కొత్తపల్లి నుంచి నంద్యాల వరకు చేపట్టాల్సిన పనుల్లో భాగంగా భూసేకరణ పూర్తవగా నష్టపరిహారం పంపిణీ 80 శాతం పూర్తైంది. నంద్యాల నుంచి జమ్మలమడుగు మధ్య పనులు జరుగుతున్నాయి. నల్లకాల్వ నుంచి వెలుగోడు మధ్య పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక్కడ అటవీ భూములకు సంబంధించి అనుమతులు రాలేదు.

**వంతెన పూర్తయితే మార్గం సుగమం :** శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో 117 గ్రామాలు, లక్షలాది ఎకరాలు ముంపునకు గురయ్యాయి. రెండువైపులా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. పుట్టీలు, మర పడవలపై నదిని ప్రమాదకరంగా దాటుతూ చాలామంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. వంతెన పూర్తయితే మార్గం సుగమం కానుంది. ఆకర్షణీయంగా రూపుదిద్దుకోనున్న ఈ వంతెనతో పర్యాటక అభివృద్ధి చెందడమే కాకుండా హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లడానికి సుమారు 70 కి.మీ. దూరం తగ్గనుంది. అలాగే ఈ వంతెన అందుబాటులోకి వస్తే తెలుగు రాష్ట్రాల్లో మరో టూరిస్ట్ స్పాట్గా గుర్తింపు వస్తుంది.

**భూసేకరణ ఇలా :** నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్‌లో వరిదేల రెవెన్యూ శివారు నుంచి సోమశిల, చెన్నంపల్లి, పెంట్లవెల్లి, మల్లేశ్వరం శివార్ల పరిధిలో 8 కి.మీ. మేర సోమశిల గుట్ట వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి 25 హెక్టార్ల అటవీభూమి, 28 హెక్టార్ల రెవెన్యూ, రైతుల పట్టాభూముల్ని సేకరించారు. ఏపీలోని సిద్ధేశ్వరం గుట్ట నుంచి కపిలేశ్వరం, నందికొట్కూరు అటవీప్రాంతంలో 25 హెక్టార్ల మేర భూ సేకరణ చేయడం, 5 కి.మీ. మేర అప్రోచ్ రహదారి నిర్మాణం చేపడతారు.



వంతెన పూర్తయితే ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య దూరంతో పాటు ఆర్థికంగా భారం తగ్గి శాశ్వతంగా రాకపోకల సమస్య తీరిపోవడంతో పాటు కృష్ణానదిలో ప్రమాదకర ప్రయాణ సంఘటనలు ఉండవని తీరగ్రామాల ప్రజలు భావిస్తున్నారు.

-ఇస్కా రాజేష్ బాబు , సీనియర్ జర్నలిస్ట్ ,93973 99298

# జూనియర్ కళాశాల విద్యార్థులకు జీఎస్టీ పై వ్యాసరచన పోటీలు



**విజయవాడ,నవంబర్ 17 (వార్తాప్రభ) :** చిత్తరంజన్ గ్రేడ్-II శాఖా గ్రంధాలయం సత్యనారాయణపురం నందు ది.1 గ్రంథాలయ వారోత్సవాలో భాగంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు జీఎస్టీ పై వ్యాసరచన పోటీ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కే.వి.ఆర్.ఎస్ ప్రసాద్ , కె. కమల్ పాల్గొనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వస్తువులు మరియు సేవల పన్ను (జీఎస్టీ) అనేది జూలై 1, 2017న భారతదేశ సంక్లిష్ట పన్ను నిర్మాణాన్ని ఒకే వ్యవస్థ కింద ఏకీకృతం చేసిన సమగ్ర, బహుళ-దశల, గమ్యస్థాన ఆధారిత పరోక్ష పన్ను అని అన్నారు.ఇది "ఒక దేశం, ఒక పన్ను" పాలనను సృష్టించే లక్ష్యంతో విలువ ఆధారిత పన్ను (వ్యాట్), ఎక్సైజ్ సుంకం మరియు సేవా పన్ను వంటి అనేక కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి పరోక్ష పన్నులను భర్తీ చేసింది అని తెలియచేశారు . తదుపరి కళాశాల విద్యార్థులు పుస్తక ప్రదర్శనలో పాల్గొనడమైనది. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ , గ్రంథాలయ సిబ్బంది కే.కే ప్రణీత, డి. మానస, డి ఉదయ్ కిరణ్ , విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ వద్ద జనతా ఇన్సూరెన్స్ క్లైమ్ చెక్ పంపిణీ



**కోడూరు,నవంబర్ 17 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన బత్తుల నాగరాజు ఇటీవల కాలంలో యాక్సిడెంట్ జరిగి మృతిచెందగా సోమవారం విశ్వనాథపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) వద్ద బత్తుల నాగరాజు భార్య సుభద్ర కు పిఏసిఎస్ చైర్ పర్సన్ తోట సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు చేతుల మీదగా 2 లక్షల రూపాయలు జనతా ఇన్సూరెన్స్ క్లైమ్ చెక్కును సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ పర్సన్లు కైతపల్లి పానకాలరావు, విశ్వనాథపల్లి వేణు, సిఈఓ చుండూరు రమేష్, అప్పికట్ల రవీంద్ర, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, బడే వెంకటేశ్వరావు, కోట రత్నరావు, విష్ణుభట్ల సూర్య నారాయణ, కోప్పనాతి వెంకటేశ్వరరావు, తోట సూర్య నరసింహారావు, తోట రాఘవయ్య, సోడా బత్తిన విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కష్టం తెలిసిన గొప్ప నేత సీఎం చంద్రబాబు - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- 21మంది బాధితులకు...11 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..
- గుడివాడలో రూ.3.31 కోట్ల రికార్డు స్థాయి సీఎంఆర్ఎఫ్ నిధులు..





**గుడివాడ,నవంబర్ 17 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పేదల కష్టం తెలిసిన గొప్ప నాయకుడు సీఎం చంద్రబాబు అని, బాధల్లో ఉన్న ప్రజలకు సహాయం అందించడంలో ఆయన ఎప్పుడూ ముందే ఉంటారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలోని 21 మంది బాధితులకు మంజూరైన 11 లక్షల చెక్కులను టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో కూటమి నేతలతో కలిసి సోమవారం ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మరియు సీఎం చంద్రబాబుకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. వివిధ కారణాలతో ఆరోగ్యశ్రీ లేనివారికి సీఎంఆర్ఎఫ్ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రజలకు ఎంతో సహాయంగా ఉండే సీఎం సహాయనిధి వ్యవస్థను ఐదేళ్లుగా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. పేద, మధ్యతరగతి వర్గాల ఆరోగ్య సంరక్షణకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ రూరల్, నందివాడ మండలం టిడిపి అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, సర్పంచ్ సింగాల రాధాకృష్ణ, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, పోలాసి ఉమా, అంజిరెడ్డి, యార్లగడ్డ సుధారాణి, అందుగుల యేసుపాదం, మెరుగు మోజేష్, రామిదేని వేణుబాబు, మరిధు రోహిణి, రెడ్డి షణ్ముఖ, వంగపండు ఆదినారాయణ, సాల్మన్, కమలయ్య, కోలవెన్ను గోపాలకృష్ణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోరిపర్తి సుబ్బారావు, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధన్యత.. :** స్థానిక ప్రజావేదిక నందు గుడివాడ నియోజకవర్గ ప్రజలు పలు సమస్యల మీద ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ని కలవడం జరిగింది. కూటమి నాయకులు వారి గ్రామ మరియు వార్డ్స్ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రజలు సమస్యలను స్వయంగా ఎమ్మెల్యే గారు అడిగి తెలుసుకున్నారు తక్షణమే వాటి మీద చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ప్రజలకు తెలియజేశారు.

# సమాజ హితాన్ని కాంక్షించే రచనలు పది కాలాలు మన్నగలుగుతాయి..

### -కుసుమ ధర్మన్న శతకాన్ని ఆవిష్కరించిన పీయూజి చైర్మన్ కొల్లి శ్రీనివాసరావు





**గుడివాడ,నవంబర్ 17 (వార్తాప్రభ) :** షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నాల్గో రోజు అయిన సోమవారం త్రిభాషా కవి హనుమంతు రామచంద్రం రచించిన కుసుమ ధర్మన్న శతకాన్ని పీయూజి చైర్మన్ కొల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితాన్ని కాంక్షించే విధంగా రచనలు చేసినప్పుడే అవి పది కాలాలు మన్నగలుగుతాయన్నారు. అనంతరం కవి చంద్రాన్ని సత్కరించారు. విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయులు తుమ్మోజు రామ లక్ష్మాచార్యులు రిటైర్డ్ డైట్ కాలేజీ ప్రిన్సిపల్ ఎంవీజీ ఆంజనేయులు ఏఎన్ఆర్ కళాశాల రిటైర్డ్ తెలుగు శాఖ అధిపతి డాక్టర్ కొడాలి శ్యామసుందర్రావు తదితరులు సమీక్షించారు. భీమేశ్వర ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పట్టపు వెంకట సత్యనారాయణ (చిన్న) కవి చంద్రాన్ని అభినందిస్తూ ఆయన అందిస్తున్న సాహితీ సేవలు సమాజానికి ఎంతగానో తోడ్పడుతాయి అన్నారు. తెలుగు భాష వికాసం సమన్వయకర్త డీఆర్బీ ప్రసాద్ సభాధ్యక్షులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎం.వీ.డి.టీ నగేష్, సాహితీవేత్తలు వంగ శ్రీనివాస్, ఎమ్.యస్.వి సత్యనారాయణ బాబు, తిరుపాల్ గుప్తా, వి.వి రాఘవాచార్యులు, వసుధ బసవేశ్వర రావు, పివిఎన్ రాజకుమారి, గ్రంథాల సిబ్బంది పి .రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థినీ విద్యార్థులకు చెస్ మరియు క్యారమ్ పోటీలు.. :** షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం లో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 3వ రోజు చెస్ మరియు క్యారమ్ పోటీలు నిర్వహించడం జరిగింది. చెస్ పోటీలలో విశ్వభారతి విద్యార్థులు G. Varsith ప్రథమ స్థానం లో నిలువగా గౌతమ్ స్కూల్ విద్యార్థులు వీ.ఐవజఎఅ రెండవ స్థానం లో వీ.ఐవఝఅంష్ఠ ంతీఅ తీవసఎ మూడవ స్థానం లో నిలిచారు తదుపరి క్యారమ్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో సీనియర్ విభాగం లో త్రివేణి స్కూల్ విద్యార్థులు k.tejesh roy మొదటి స్థానం లో నిలువగా ఐ.శ్రీశీనివంష్ఠ రెండవ స్థానంలో గెలుపొందారు తదుపరి జూనియర్ విభాగం లో montessori విద్యార్థి L.sricharan మొదటి స్థానం గౌతం స్కూల్ విద్యార్థి చీ.ఝఅ జవఅఙ్ఞ్ ఝ్షఅని రెండవ స్థానంలో గెలుపొందారు ఈ కార్యక్రమం లో గ్రంథాలయ అధికారి ఎం.వి.డి.టి నగేష్, గ్రంథాలయ సిబ్బంది బీడీసీ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ శాఖా గ్రంధాలయం నందు.. :** 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శాఖా గ్రంథాలయం రాజేంద్రనగర్ నందు ది 16.11.25న విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్న ర్వహించడమైనది. అలాగే 17.11.2025న విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు శాంతి, పాఠశాల సిబ్బంది, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డా॥ బెజ్జంకి కి రాపాక ఏకాంబరాచార్యులు స్మారక సాహితీ పురస్కారం





**గుడివాడ,నవంబర్ 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో 'సాహితీ సుత్రామ' రాపాక ఏకాంబరాచార్యులు 85వ జయంతి సందర్భంగా పట్టణంలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో పలువురికి ఏకాంబరాచార్యులు స్మారక సాహితీ పురస్కారాలను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం, కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, రచయిత డాక్టర్ బెజ్జంకి జగన్నాధాచార్యులు కు రాపాక ఏకాంబరాచార్యులు స్మారక సాహితీ పురస్కారాన్ని అందజేసి, విశ్వ సాహితీ భూషణ్ బిరుదును ప్రదానం చేసి, జ్ఞాపిక, దుశ్శాలువాతో సత్కరించారు. ఉప పురస్కారాలకు ప్రముఖ కవి, రచయిత డాక్టర్ తేలి పార్ధసారధి కి విశ్వ సాహితీ శ్రేష్ఠ బిరుదును, పోకూరి చంద్రశేఖర్ కు విశ్వ సాహితీ వల్లభ బిరుదులను ప్రదానం చేసి జ్ఞాపిక, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. తొలుత జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి అతిథులకు, పురస్కార గ్రహీతలకు ఆహ్వానం పలుకగా, విశ్వకర్మ భగవానుడు కి పుష్పార్చన చేసి, రాపాక చిత్రం పటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. చింతలూరి సత్యనారాయణ అధ్యక్షోపన్యాసం చేశారు. ముఖ్య అతిధి భవిరి రవి సమాజంలో సాహిత్యానికి ఉన్న ప్రాముఖ్యతను, రాపాక వారితో గల సంబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. విశిష్ట అతిధి తు మ్మోజు రామలక్ష్మణాచార్యులు రాపాక సాహితీ ప్రస్థానం పై సాహిత్యోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో వసుధ బసవేశ్వరరావు, వంగిపురపు రాఘవాచారి, వల్లభాపురపు కిషోర్, లక్కోజు రామ మోహన్, త్రిమూర్తి కోటేశ్వరరావు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్ధా హరి వెంకట ప్రసాద్, చింతలూరి ఉమాదేవి, వంగిపురపు నవీన్ కుమార్, వంగిపురపు కిరణ్, మోకా మాధవరావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా సంఘం కోశాధికారి చిట్టూరి ప్రవీణ్ కుమార్ వందనం సమర్పణ చేశారు.

# సమనత్వమే అయ్యప్పస్వామి మాల తత్త్వం : యార్లగడ్డ





**హనుమాన్ జంక్షన్, నవంబర్ 17 (వార్తాప్రభ) :** సమాజంలో పేద, ధనిక తారతమ్యం లేదని, కుల, మత బేదాలకు తావులేకుండా అందరూ సమానమే అన్న తత్వాన్ని అయ్యప్ప స్వామి మాల బోధిస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. బాపులపాడు మండలం అంపాపురం, రేమల్లె గ్రామాల్లో, విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామం పోరంకి రోడ్లోని శ్రీ స్ అపార్ట్మెంట్లో ఆదివారం రాత్రి జరిగిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శబరిమల వాసునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజలందరూ సమానమే అన్న సత్యాన్ని అయ్యప్ప స్వామి మాల సూచిస్తుందన్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో ఉండాలని అయ్యప్ప మాల నియమావళి పేర్కొన్నట్లు చెప్పారు. 41 రోజులపాటు నియమనిష్టలతో అయ్యప్పను కొలిచిన అనంతరం ఇరుముడి కట్టుకుని అయ్యప్ప సన్నిధికి చేరుకుని పదునెట్టాంబడి నెక్కి స్వామిని దర్శించుకోవడం ప్రత్యేక అనుభూతిని ఇస్తుందన్నారు. త్రికరణ శుద్ధితో స్వామిని కొలిచిన వారి కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమై వెలసిల్లిన అయ్యప్పని దర్శించుకోవడం అదృష్టంగా పేర్కొన్నారు. కేరళ ప్రభుత్వ సూచనలను భక్తులందరూ తప్పనిసరిగా పాటించాలని, నదులు, కాలువల్లో స్నానం చేసేటప్పుడు ముక్కులోకి నీరు పోకుండా జాగ్రత్త వహించాలని, సురక్షిత నీటిని సేవించాలని శబరిమల వెళ్ళే అయ్యప్పస్వాములు, భక్తులకు సూచించిన యార్లగడ్డ, భక్తుల శబరిమల యాత్ర విజయవంతం కావాలని కాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివాలయాల్లో కార్తీక సోమవారం సందడి

### -చివరి సోమవారం కావడంతో ఆలయాలకు పోటెత్తిన భక్తులు..



**గుడివాడ,నవంబర్ 17 (వార్తాప్రభ) :** పట్టణంలోని శివాలయాల్లో కార్తీక సోమవారం సందడి నెలకొంది. పవిత్ర కార్తీకమాస చివరి సోమవారం కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండి వేద పండితులు స్వామివారికి విశేష అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, గౌరీ శంకరపురం లోని శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం, బేతవోలులోని శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థానం, తదితర ఆలయాల్లో వేలాదిగా భక్తుల రాకతో సందడి నెలకొంది. మహిళలు కార్తీక దీప పూజలు చేస్తూ తమ మొక్కులను చెల్లించుకున్నారు. గుడివాడలోని ఆలయాల్లో కార్తీక మాసోత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని దేవాదాయ శాఖ అధికారి కందుల గోపాలరావు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో ఉత్సవాలు చివరి దశకు చేరుకున్నట్లు ఆయన చెప్పారు. కార్తీక సోమవారం కావడంతో ఆలయాలకు వచ్చిన వేలాది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు.

# శాశ్వత అన్నదాన పథకానికి భక్తుల విరాళాలు..



**గుడివాడ,నవంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద జగన్నాధపురంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన మరియు దూర ప్రాంత భక్తులకు నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమమునకు లక్ష్మీనరసింహపురం గ్రామ వాస్తవ్యులు కూన కృష్ణారావు జ్ఞాపకార్థం వారి సతీమణి లక్ష్మి రూ.10,000/- (పది వేల రూపాయలు) శాశ్వత అన్నదాన పథకము నకు విరాళముగా అందజేసారు. దాతకు శ్రీ స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించి శేష వస్త్రము ప్రసాదములు అందజేసారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి కందుల వేణుగోపాలరావు మాట్లాడుతూ శ్రీ స్వామివారికి స్థిరచేర ఆస్తులు ఏమీ లేవని కేవలం భక్తులు సమర్పించే విరాళముల ద్వారానే అత్యంత వైభవముగా విరాజిల్లుచున్నది అని తెలియజేసినారు. ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ (చిట్టి బాబు) మాట్లాడుతూ అన్నదానం గొప్పదని అందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసారు.


**మాజీ దేవస్థానం ట్రస్టీ రమణకుమార్ విరాళం అందజేత.. :** కృష్ణా జిల్లా గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన మరియు దూర ప్రాంత భక్తులకు నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమమునకు ఆలయ మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు తిరుక్కోవళ్లూరి వెంకట రమణ కుమార్ మనవరాలు తన్వి జన్మదినోత్సవం సందర్భంగా రూ. 5116/- ఐదు వేల నూట పదహారు రూపాయలు శాశ్వత అన్నదాన పథకమునకు విరాళముగా అందజేసి ఉన్నారు.

# పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ
- పత్తి కొనుగోలు కేంద్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నందిగామ,నవంబర్ 17 (వార్తాప్రభ) :** పత్తి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యంత పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చెప్పారు. సోమవారం నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రారంభమైన పత్తి కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... 2025 -26 పత్తి సీజన్ కు కేంద్ర ప్రభుత్వం 8,110 రూపాయల కనీస మద్దతు ధరను నిర్ణయించిందని చెప్పారు. తేమశాతం 8, అంతకన్నా తక్కువ ఉన్న పత్తికి ఈ ధర లభిస్తుందని చెప్పారు. 8 శాతం నుంచి 12 శాతం వరకు పెరిగిన ప్రతి శాతానికి ఒక శాతం చొప్పున మద్దతు ధర తగ్గుతుందని చెప్పారు. పత్తి అమ్మకానికి రైతు సేవ కేంద్రానికి ఆధార్, పట్టాదారు పాసుపుస్తకంతో వెళ్లి నమోదు చేసుకోవాలని సూచించారు. "కపాస్ కిసాన్" యాప్ ద్వారా పత్తి అమ్మకం స్లాట్ బుక్ చేసుకోవచ్చని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 400 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంచాలకులు (ఆర్జెడి) కే. శ్రీనివాసరావు, ఏడి డి.రాజాబాబు, సిసిఐ కొనుగోలు దారు ఎం.వెంకటేశ్వర నాయక్ పాల్గొన్నారు.



స్థానిక గౌరీశంకరపురంలో గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు రెడ్ క్రాస్ ఆధ్వర్యములో 300 విద్యార్థులకు రక్త వర్గ నిర్ధారణ చేయటం జరిగినది. ఈ కార్యక్రమము లో కళాశాల ప్రిన్సిపాల్ సి. రవీంద్ర బాబు జిల్లా సెక్రటరీ భవిరి శంకర్ నాథ్, పి.ఓ. సతీష్ చంద్ర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.జీవన్ మరియు రెడ్‌క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,నవంబర్ 17 (వార్తాప్రభ) :

# బాధ్యతలు చేపట్టిన మైలవరం ఏఎంసి పాలకవర్గం

## -పాలకవర్గానికి అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్





ప్రమాణస్వీకారం చేసిన ఏఎంసి పాలకవర్గం

**మైలవరం,నవంబర్ 17 (వార్తాప్రభ) :** మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సోమవారం మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టింది. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చైర్మన్ పొనకల్ల నవ్యశ్రీ, వైస్ చైర్మన్ చేబ్రోలు రాజు, పాలకవర్గ సభ్యులకు ముందుగా అభినందనలు తెలియ జేసి వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. కూటమి ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా రైతులకు పారదర్శకంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు తదితరు లు పాల్గొన్నారు. మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ హానర్ రీ చైర్మన్ గా స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్, చైర్మన్ పొనకల్ల నవ్య శ్రీ, వైస్ చైర్మన్ చేబ్రోలు రాజు సభ్యులు గా బాణావతు చిన్ని, మల్లాది పోతరాజు,తెల్లాకుల ఉష,మరీదు పుష్పావతి,జవ్వాది నాగేశ్వరరావు, వేమిరెడ్డి పెద్ద సత్యనారాయణ రెడ్డి,గేర అనిత, షేక్. నసీమా, గరిమెళ్ళ పావని,కొండపల్లి మణికంత, ఆకుతోట లక్ష్మీ తులసి,పొట్లబత్తిన వెంకటేశ్వరరావు, పిన్ని బోయిన సుబ్బారావు, మైలవరం పిఏసిఎస్ చైర్ పర్సన్, మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు, మైలవరం గ్రామపంచాయతీ సర్పంచ్, ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ ట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేశారు.

# డీజి లక్ష్మీ సెంటర్ ప్రారంభించిన తంగిరాల సౌమ్య



**నందిగామ,నవంబర్ 17 (వార్తాప్రభ) :** స్థానిక గాంధీ సెంటర్ నందు మున్సిపల్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీజీ లక్ష్మీ సెంటర్‌ను సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి మరియు స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు మెప్మా చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. డీజి లక్ష్మీ సెంటర్ ద్వారా మహిళలకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణలు, ఆర్థిక సాయం, వనరుల సమన్వయం వంటి సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని వెల్లడించారు. మహిళలు శ్రమిస్తే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తుందని తంగిరాల సౌమ్య తెలియజేశారు. నందిగామలో మహిళలకు మరిన్ని అవకాశాలు, మరిన్ని ప్రోత్సాహక పథకాలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక మహిళలకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని, నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఇది ఒక వేదికగా మారుతుందన్నారు. అనంతరం తంగిరాల సౌమ్య సెంటర్‌లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,కూటమినేతలు మున్సిపల్ అధికారులు, మెప్మా ప్రాజెక్టు సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కె. సీతారామపురం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 17 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలం కె. సీతారామపురం గ్రామంలో మండల కమిటీ అధ్యక్షుడు నక్కా గాంధీ మరియు ఎంపీపీ ఎర్రగొర్ల నాగేష్ ఆధ్వర్యంలో గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పడకల వీర్రాజు గ్రామ పార్టీ అధ్యక్షుడిగా, మునిపల్లి సాయి తేజ గ్రామ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామ పార్టీ అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నాయకులకు హర్షం వ్యక్తం చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అలాగే మొత్తం 12 అనుబంధ కమిటీలు కూడా ఏర్పాటు చేయబడ్డాయని, ఆ కమిటీల ఎన్నికల వివరాలను పేపర్ పూర్వకంగా మండల అధ్యక్షుడు నక్కా గాంధీ కి ఈరోజు అందజేయడం జరిగింది. గ్రామం అభివృద్ధి మరియు పార్టీ బలోపేతం కోసం కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాయర వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ చెన్నుబోయిన శివయ్య, చెన్నుబోయిన శ్రీనివాసరావు, పానె వెంకట భద్రయ్య, పానె ప్రభాకరరావు, పడకల వీరాస్వామి, చెన్నుబోయిన సత్యనారాయణ, మంగళపాటి జ్యోతికుమార్, మంగళపాటి రాజరత్నం, బొడ్డు వెల్సన్, కడగంచి సాయికుమార్, చెన్నుబోయిన ఏసురాజు తదితరులు పాల్గొన్నారు..

# ఉమ్రా యాత్రికుల మరణం అత్యంత బాధాకరం

- సౌదీ అరేబియా మృతులకు సంతాపం తెలిపిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు





**నందిగామ,నవంబర్ 17 (వార్తాప్రభ) :** సౌదీ అరేబియా లోని మక్కా షరీఫ్ నుండి మదీనా వెళ్లే దారిలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మృతి చెందిన 42 మంది ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన యాత్రికుల ఆత్మకు శాంతి చేకూర్చాలని తెలుగుదేశం పార్టీ పట్టణ మైనార్టీ సెల్ నాయకులు అల్లాను ప్రార్థించారు. సోమవారం స్థానిక శాసన సభ్యురాలు కార్యాలయంలో జరిగిన సమావేశంలో సౌదీ అరేబియా బస్సు ప్రమాదాన్ని తీవ్రమైన దుర్ఘటనగా ముస్లిం సోదరులు పేర్కొన్నారు. ప్రమాదంలో మృతి చెందిన ఉభయ తెలుగు రాష్ట్రాల ముస్లిం సోదరుల కుటుంబాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అల్లా:ని వేడుకుంటూ వారి కుటుంబాలకు అండగా నిలవాలని ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కోరారు. ఈ సమావేశంలో పట్టణం తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇమామ్ జానీ, మైనార్టీ నాయకులు పఠాన్ బుడేమియా ఖాన్, షేక్ పితాన్ మేస్త్రి, షేక్ ఖాజా, షేక్ ఇమామ్, షేక్ హనీఫ్, షేక్ రబ్బానీ, షేక్ ఉద్దండు, సయ్యద్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ విద్యార్థులకు పరిశ్రమ-అనుకూల నైపుణ్యాలు అవసరం : సీబీసీ అధికారి ఆర్. రమేష్ చంద్ర




**విజయవాడ,నవంబర్ 17 (వార్తాప్రభ) :** భారతీయ ఫార్మసీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ఫార్మసీ విద్యార్థులు విద్యతో పాటు సాఫ్ట్ స్కిల్స్ మరియు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అభ్యసించాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఆర్. రమేష్ చంద్ర పిలుపునిచ్చారు. ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ (ఐ పి ఏ), ఐపీఏ-ఎస్ఎఫ్ (ఐ పి ఏ ఎస్ ఎఫ్) సంయుక్తంగా ఈ ఏడాది "వాక్సిన్ లకు మద్దతుదారులుగా ఫార్మసిస్టులు" ఇతివృత్తం మీద విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఫర్ విమెన్, ఎనికేపాడులో నిర్వహించిన 64వ నేషనల్ ఫార్మసీ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. మరో నాలుగేళ్లలో 100 బిలియన్ డాలర్ల విలువకు చేరనున్నదని అంచనా వేస్తున్న, భారతీయ ఫార్మా పరిశ్రమకు అవసరమైన ఫార్మాస్యూటికల్ సైన్సెస్, అనలిటికల్, రిసెర్చ్ & డేటా స్కిల్స్, క్వాలిటీ కంట్రోల్, క్లినికల్ మరియు పేషెంట్-కేంద్రిత నైపుణ్యాలు, బిజినెస్, మార్కెటింగ్ వంటి అంశాలలో నైపుణ్యం పెంచుకుని విద్యార్థులు సర్టిఫికేషన్ పొందాలని ఆయన సూచించారు. పరిశ్రమ%-%సంస్థల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేస్తూ, లైఫ్ సైన్సెస్ సెక్టర్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ (ఎల్ ఎస్ ఎస్ డి సి) ద్వారా కేంద్ర ప్రభుత్వం ఫార్మసీ విద్యార్థులకు అందిస్తున్న మద్దతును ఆయన వివరించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అమలు చేస్తున్న మెడికల్ పరికరాల పరిశ్రమ బలోపేతానికి, సామర్థ్యవృద్ధి & నైపుణ్యాభివృద్ధి పథకాన్ని కూడా వినియోగించుకోవాలని ఆయన విద్యార్థులు, కళాశాలలు, పరిశ్రమలను కోరారు. సమావేశంలో, ప్రపంచ ప్రీమ్యచ్యూరిటీ దినం సందర్భంగా మాట్లాడుతూ, వైద్య విధానంలో పురోగతితో సమయానికి ముందే పుట్టిన శిశువులు బంగారు భవిష్యత్ ను పొందుతున్నారని రైన్బో చిల్డ్రన్ హాస్పిటల్, విజయవాడ కన్సల్టెంట్ ఓ బి జి & గైనెక్, లాపరోస్కోపిక్ సర్జన్ డా. స్నేహా మద్దుకూరి తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని ఆమె సూచించారు. నేషనల్ ఫార్మసీ వారోత్సవాలలో భాగంగా, విద్యార్థులు సమీప గ్రామాల సందర్శన చేసి వివిధ టీకా కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. నిపుణుల ప్రసంగాలు, పునశ్చరణ కార్యక్రమాలు, పోటీలు కూడా నిర్వహిస్తారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు, విద్యార్థులు మరియు అధ్యాపకులు ఎనికేపాడు గ్రామంలో టీకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

# రజకుల సంక్షేమానికి కృషి చేస్తా

- అసంపూర్తి కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తా
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్




**రామచంద్రపురం, నవంబర్ 17 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రజకుల అభివృద్ధికి,వారి సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం ద్రాక్షారామం మార్కెట్ యార్డ్ ఆవరణలో రాష్ట్ర రజక చైతన్య సేవా సంస్థ అధ్యక్షులు కాకినాడ రామారావు అధ్యక్షతన రజకుల వన సమారాధన ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సుభాష్ మాట్లాడుతూ రజకుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి చెరువులు కేటాయింపు, రుణాలు మంజూరు, పనిముట్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని సభలో హామీ ఇచ్చారు. వన సమారాధన ద్వారా జాతి సమైక్యత సాధ్యమవుతుందన్నారు. గుంటూరు -2 ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రజకులను గుర్తించి తనకు ఎమ్మెల్యే సీటు కేటాయించారని కృతజ్ఞతలు తెలిపారు. రజకుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభాధ్యక్షులు, రాష్ట్ర రజక చైతన్య సేవా సంస్థ అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు మాట్లాడుతూ బీసీలకు వెన్నుదన్నుగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న సమస్య రజకులను ఎస్సీ జాబితాలో కలపాలని, మంత్రి సుభాష్ ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. 18 రాష్ట్రాల్లోనూ, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లోనూ రజకులను ఎస్సీల్లో చేర్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే జీవో నెంబర్ 344 ప్రకారం రజకులకు ప్రతి గ్రామంలో చెరువులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఏ ఎం సి డైరెక్టర్ కేశనకుర్తి వెంకటేశ్వరరావు, కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సూది కొండ రాముడు, మాజీ కౌన్సిలర్ కోటిపల్లి శివాజీ తదితరులు మాట్లాడుతూ ఐకమత్యంతో అన్ని సమస్యలు సాధించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రజక సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఐఐ భాగస్వామ్య సదస్సు సూపర్ సక్సెస్ : యార్లగడ్డ

- రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు
- మూడు ప్రాంతాలు సమాన అభివృద్ధి



**గన్నవరం,నవంబర్ 17 (వార్తాప్రభ) :** విశాఖపట్నంలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి విజయవంతమైందని ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో రూ. 13.26 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఒప్పందాలు కుదుర్చుకోగా 16.13 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భాగస్వామ్య సదస్సు విశాఖపట్నంలో నిర్వహించినప్పటికీ ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ మూడు ప్రాంతాల్లోనూ సమానంగా పెట్టుబడులు పెట్టేలా మంత్రి లోకేష్ పారిశ్రామికవేత్తలకు దిశానిర్దేశం చేశారని వివరించారు. పవర్ సెక్టార్, డ్రోన్ రెన్యువబుల్ ఎనర్జీ, టెక్స్ టైల్ హబ్ గా రాయలసీమ, క్వాంటం, ఆక్వా, పోర్టు ఆధారిత ఇండస్ట్రియల్ హబ్ గా కోస్తా ఆంధ్ర, డాటా టెక్నాలజీ, ఏఐ సంస్థలు ఉత్తరాంధ్రలో ఏర్పాటు అవుతున్నాయని తద్వారా మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితోపాటు ప్రతి నియోజకవర్గంలో ఒక ఎమ్.ఎస్.ఎం.ఈ పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ద్వారా అన్ని నియోజకవర్గాల్లో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని తద్వారా నిరుద్యోగులకు స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని యార్లగడ్డ పేర్కొన్నారు. విశాఖ సదస్సులో రూ. 13. 26 లక్షల కోట్ల పెట్టుబడులతో, 16.13 లక్షల మందికి ఉద్యోగాలు లభించేలా 613 ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. సదస్సుకి ఒకరోజు ముందే రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 1.26 లక్షల ఉద్యోగాలు కల్పించేలా 35 సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకోవడాన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారన్న విషయం తేటతెల్లమవుతుందన్నారు. సదస్సు తొలి రోజు రూ.28.26 లక్షల కోట్ల పెట్టుబడులతో, 12.05 లక్షలు మందికి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు యార్లగడ్డ వివరించారు. జగన్మోహన్ రెడ్డి వేధింపులతో భయపడి వెళ్లిపోయిన రెన్యూ, హీరో ఫీచర్స్, ఏబీసీ సంస్థలు రాష్ట్రానికి తిరిగి వచ్చి పెట్టుబడులు పెడుతుండటం చంద్రబాబు పై పారిశ్రామికవేత్తలకు ఉన్న నమ్మకానికి, కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని యార్లగడ్డ కొనియాడారు. ఐటీ శాఖ మంత్రి లోకేష్ రాష్ట్రంలోని ఐటీ యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పెద్ద సంఖ్యలో ఐటీ సంస్థలను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని లోకేష్ కృషి ఫలితంగా ఇప్పటికే ఐటీ సంస్థలు రాష్ట్రానికి క్యూ కట్టాయని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వ కృషి తో రానున్న మూడేళ్లలో రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు అవడంతోపాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని యువతకు యార్లగడ్డ భరోసా ఇచ్చారు.




ఇటీవలే మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ కుమారుడు మోపిదేవి రాజీవ్ వివాహము ఆయన సందర్భంగా వారి స్వగృహం వద్ద శుభాకాంక్షలు తెలియజేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్
-విజయవాడ,నవంబర్ 17 (వార్తాప్రభ) :

# ఘనంగా అభయ వీరాంజనేయ స్వామి ఆలయ నాలుగో వార్షికోత్సవ వేడుకలు

## -వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**కోడూరు, నవంబర్ 17 (వార్తాప్రభ) :** కోడూరు మండలం మందపాకల శివారు పాదాలవారిపాలెం గ్రామంలో శ్రీ అభయ వీరాంజనేయ స్వామి వారి ఆలయ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం నిర్వహించిన ఈ వేడుకలకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ - సాయి సుప్రియ దంపతులు విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొనగా, వారిని ఆలయ అర్చకులు, కమిటీ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నారి బాలిక ప్రదర్శించిన నాట్య కళా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శిర్విశెట్టి వారి వివాహ వేడుకలు




**మచిలీపట్నం,నవంబర్ 17 (వార్తాప్రభ) :** మచిలీపట్నం కు చెందిన ప్రముఖ వ్యాపారస్తులు శిర్విశెట్టి యతి సత్య ఆంజనేయులు (అంజిబాబు) శ్రీమతి రమాదేవిల ద్వితీయ పుత్రుడు భరద్వాజ్ విజయవాడకు చెందిన డాక్టర్ లక్ష్మీప్రియ ల వివాహం విజయవాడ లబ్బీపేట లోని ఎస్ఎస్ లక్ష్మి కన్వెన్షన్ హాలులో శనివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, శాసనసభ సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ,గద్దె రామ్మోహన్ రావు మాజీ శాసనసభ సభ్యులు మల్లాది విష్ణు ,వెల్లంపల్లి శ్రీనివాసరావు తో పాటు ఆయా రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బంధువులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. కాగా ఆదివారం రాత్రి మచిలీపట్నంలోని ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో రిసెప్షన్ విందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన వధూవరులను వినూత్న రీతిలో నిర్వాహకులు పరిచయం చేశారు. అత్యంత సుందరంగా సినీ తరహా భారీ సెట్టింగ్ వేశారు. విద్యుత్ దీపకాంతులలో మెరిసిపోతున్న నవదంపతులు ఆహుతులకు అభివాదం చేస్తూ నడుచుకుంటూ కళ్యాణ వేదికకు వస్తుండగా చెలికత్తెలు పూల వర్షం కురిపిస్తూ కృత్య భంగిమలతో స్వాగతం పలికారు. ఈ రిసెప్షన్ విందు వేడుకకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)తో పాటు నగరంలోని పలువురు ప్రముఖులు వ్యాపారస్తులు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బంధువులు స్నేహితులు వందల సంఖ్యలో విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహత్సవాన్ని శిర్విశెట్టి చక్రవర్తి గణేష్,శిర్విశెట్టి మోహనరావు, శిర్విశెట్టి భాస్కర్ లు అన్ని తామై దగ్గరుండి చక్కటి ఏర్పాట్లు చేశారు. రిసెప్షన్ కు వచ్చిన వారిని పేరుపేరునా పలకరించి స్వాగతించారు. తమకుమారుని వివాహ రిసెప్షన్ కు విందుకు వచ్చి నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి శిర్విశెట్టి యతి సత్య ఆంజనేయులు (అంజిబాబు) దంపతులు కృతజ్ఞతలు చెప్పారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# ఇద్దరిపై పోక్సో కేసు నమోదు....రిమాండ్ కు తరలింపు



మైలవరం:నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్టీఆర్ జిల్లా,మైలవరం పోలీస్ స్టేషన్ లో ఇద్దరు వ్యక్తులపై పోక్సో కేసు నమోదయ్యింది.వీరిద్దరినీ పోలీసులు రిమాండ్ కు తరలించారు.స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం మైలవరం మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన ఏరువ జమలారెడ్డి(43) గత 3 సంవత్సరాల క్రితం అతని భార్యతో విడాకులు తీసుకుని ఒంటిరిగా నివసిస్తు త్రాగుడు కు బానిసై తనకున్న పొలాన్ని అమ్ముకుని వచ్చిన డబ్బులతో త్రాగి జల్సాలు చేస్తున్నాడు.ఈ క్రమంలో ఇదే గణపవరం గ్రామా నికి చెందిన తన స్నేహితుడు అయిన బెల్లంకొండ నాగరాజు జమలారెడ్డి ని బావమరిది అని సంబోదిస్తూ తన 15 సంవత్సరాల మైనర్ కుమార్తెని ఇచ్చి వివాహం చేస్తానని చెప్పి పలు దపాలుగా జమలారెడ్డి నుంచి సుమారు రూ.20 లక్షలు వరకు దండుకుని కార్ వగైరా పనిముట్లు కొన్నాడు.మైనర్ అయిన అతని కుమార్తెని నాగరాజు తన స్నేహితుడు జమలారెడ్డి తో 2 సార్లు వివాహం చేసినట్లు, కాపురానికి ఇష్టపడని తన కుమార్తెని మద్యం కు అలవాటు చేశాడు. 12 నవంబర్ 2025 వ తేదీ రాత్రి సమయంలో జమలారెడ్డి ని డబ్బులు అడుగగా,అందుకు అతను నీ కూతురిని కాపురానికి పంపిస్తే డబ్బు లు ఇస్తానని చెప్పగా అంతట నాగరాజు తన కూతురితో జమలారెడ్డి ఉంటున్న ఇంటికి వెళ్లి 10,000 రూపాయలు తీసుకుని కాపురం చేసుకో అని తన కుమార్తెని అక్కడే వదిలి వెళ్ళిపోయాడు. ఇష్టం లేని కుమార్తెతో జమలారెడ్డి అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆమె చుట్టుప్రక్కల వారి సహాయంతో బయటపడి మైలవరం పోలీసులను ఆశ్రయించింది.దీంతో పోలీసులు ఏరువ జమలారెడ్డి ఏ 1 ముద్దాయిగా,బెల్లంకొండ నాగరాజు ఏ 2 ముద్దాయిలుగా ధ్రువీకరిస్తూ ఇరువురిపై కేసు నమోదు చేసి, ఇద్దరిని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ ఐ సుధాకర్ తెలిపారు.

# రోడ్డు ని కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోండి

**మక్త మహబూబ్ పేట గ్రామస్తుల వినతి**





**శేరిలింగంపల్లి,నవంబర్ 17 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ లో గల మక్తమహబూబ్ పేట్ గ్రామం వాసులు సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ కు రోడ్డు కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా మక్త గ్రామవాసులు మాట్లాడుతూ రెడ్డి కాలని,బీకే ఎన్ క్లేవ్,జేపీ నగర్, హెచ్ ఎం టి స్వర్ణ పూరి తదితర కాలనీలనుండి దీప్తిశ్రీ నగర్,లింగంపల్లి,చందానగర్ వైపు వెళ్లాడనికి గత వంద సంవత్సరాలకు పూర్వం నుండి మట్టి రోడ్డు ఉండేది,హెచ్ ఎం టి స్వర్ణ పూరి కాలని,జేపీ నగర్,రెడ్డి కాలని,బీకే ఎన్ క్లేవ్ తదితర కాలనీల ప్రజలు ఇదే దారి గుండా రాకపోకలు సాగిస్తుంటారు.జనాభా పెరిగేకొద్దీ ప్రభుత్వం కాలక్రమేనా దీనిపై బీటీ రోడ్డు వేశారు.అనంతరం మీ ఆయా%శీ%లోనే సీసీ రోడ్డు కూడా వేశారు.ప్రజావసరాలను దృష్టి లో ఉంచుకొని రోడ్డును వేస్తే ఓ వ్యక్తి మద్యలోకి వచ్చి మక్త ప్రభుత్వ పాఠశాల వద్ద రోడ్డు ను ఆక్రమించి ఈ స్థలం తనదే అంటూ రోడ్డు కు అడ్డంగా రేకులు పాతి రోడ్డు ను మూసివేశాడు.ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి అంతర్గత రోడ్లను అభివృద్ధి చేస్తుంటే ఉన్న రోడ్డు ను మూసి వేశారు.సదరు వ్యక్తి తన పట్టా భూమి అని చెప్పి ఇతరులకు దారి చూపి ప్లాట్లు గా అమ్మేశాడు. పక్కవాళ్ళకు ప్లాట్లు అమ్మే ముందు ఇదే దారిని చూపి అమ్మేశాడు.తిరిగి ఇప్పుడు ఇందులో నుండి దారి లేదని అన్ని శాఖల అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడు.తమ ఆఫీస్ వాళ్ళే కొనుకున్న ప్లాట్లకు ఎల్ ఆర్ ఎస్ కూడా కట్టించుకున్నారు.మేము పలు మార్లు అధికారులకు పిర్యాదు చేయగా వస్తున్నారు, వెళ్తున్నారు తప్పా అతని డాక్యుమెంట్ లను పరిశించడం లేదు. కొనుక్కున్న ప్లాట్ల యజమానులను విచారించడం లేదు.మీరు సదరు రోడ్డును పరిశీలించి రోడ్డును పునరుద్ధరించాలని చుట్టుపక్కల కాలనీల వాళ్ళ తరుపున గ్రామ సంక్షేమ సంఘం సభ్యుల%శీ% డిమాండ్ చేస్తున్నాము.కాలనీలో నెలకొన్న రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు,కాలనీవాసులు జోనల్ కమిషనర్ ను కోరారు.త్వరలోనే రోడ్డు సమస్యను పరిశీలించి చర్యలు చేపడతామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ హామీ ఇచ్చారు.

# పిఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్ కృష్ణా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక.



**చల్లపల్లి: అవనిగడ్డ: నవంబర్ 17(వార్తాప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ కృష్ణా జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.మచిలీపట్నం లోని కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో కృష్ణా జిల్లా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా పి.సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా ఎ.రాఘవేంద్ర రెడ్డి, ఉపాధ్యక్షునిగా బి.రామారావు , కోశాధికారిగా బి.శ్రీనివాసు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి.దీప లను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.వి.సూరిబాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.గత పాలకవర్గంలో కోశాధికారిగా పనిచేసిన బి.శ్రీనివాసు నూతన కార్యవర్గం లోనూ మరోసారి కోశాధికారిగా ఎన్నిక కావడం విశేషం.

# 150 ఎకరాల గ్రామ రైతులు వెళ్లే దారిని ముసివేసి ఇబ్బంది పెడుతున్న వైనం



**నూజివీడు, నవంబర్ 17 :**(వార్తా ప్రభ ప్రతినిధి) నూజివీడు మండలం, జంగంగూడెం గ్రామంలో సుమారు 156 ఎకరాల భూమికి ఎదురుగా ఉన్న మూడు ఎకరాలు ఇటీవల ఖరీదు చేసిన బేతాళ పౌలు అనే రిటైర్డ్ మాస్టారు దాన్ని కొని ఆ 3 ఎకరాలకి ఆనుకొని ఉన్న 150 ఎకరాల రైతులని లోనికి వెళ్ళనివ్వకుండా చుట్టూరు తీగలు కట్టి మధ్యలో గేటు పెట్టి తాళం వేసి లోపలికి వెళ్ళనివ్వకుండా ఇబ్బందులుకు గురి చేస్తున్నారని ఈ విషయం గురించి పి.జె.ఆర్ లో సబ్ కలెక్టర్ కి అర్జీ ఇవ్వటం జరిగిందని పలువురు పేర్కొన్నారు. ఈ విషయం గురించి సబ్ కలెక్టర్ పొలాలను వీక్షించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు టిడిపి నేత పొట్లూరి అశోక్ తెలియజేశారు.ఈ దారి గురించి సదరు పొలాన్ని కొనుగోలు చేసిన బేతాళ పౌలు తో మేము మాట్లాడామని ఎకరం 20 లక్షల చొప్పున ఆయన కొనుగోలు చేస్తే ఈ పొలంలో నుంచి దారి కోసం 16 సెంట్లు అవసరమవుతుందని దాన్ని కూడా ఎకరం 50 లక్షలు 16 సెంట్లు కి విలువకట్టి ఇస్తామని చెప్పిన సదరు బేతాళ పౌలు పట్టించుకోవట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక గొల్లపల్లి రఘునాథ స్వామి ఆలయ భూములు కూడా ఆ 150 ఎకరాలలోనే ఉన్నవని వాటికి దారి అది అన్నారు.

## వెల్దండలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కశిరెడ్డి.

**పేదల కుటుంబంలో వెలుగులు నింపిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



ఎల్బీనగర్ / వార్త ప్రభ ( నవంబర్ 17) : వెల్దండ మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఐమాక్స్ లైట్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అనంతరం నూతన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, స్థానిక చెరువులో చేప పిల్లలను వదిలి పర్యావరణ పునరుజ్జీవనానికి తోడయ్యారు. ఇక లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని వివరించారు . ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజలు , కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు పట్టణంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ సీహెచ్.విజయ ప్రతాప్‌రెడ్డి **– వార్తా ప్రభ ప్రతినిధి, తిరువూరు**

# సామాజిక సేవలో అరుదైన గౌరవం..

**- పారిశ్రామికవేత్త రాఘవేందర్ రావు**

**- కాప్రా కావు సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం..**




**కాప్రా, నవంబర్ 17: (వార్తా ప్రభ)** నిత్యం సామాజిక సేవ కార్యక్రమాలలో విశేషంగా కృషిచేస్తున్న రెడ్డిశ్రీనివాసరావుకు డాక్టరేట్ అందజేయడం అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త బొండాడ గ్రూప్ ఛైర్మన్ బొండాడ రాఘవేంద్రరావు అన్నారు. కాప్రా సర్కిల్ కు చెందిన రెడ్డిశ్రీనివాసరావు సామాజిక సేవ కార్యక్రమాలలో చేస్తున్న కృషిని గుర్తించి ఇటీవల మలేషియాకు చెందిన మాస్ట్రో గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పట్టా అందజేసి గౌరవించారు. సోమవారం కాప్రా కావు కులాల ఐక్య వేదిక ప్రతినిదులు రెడ్డిశ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధి దశ నుంచే నాయకుడిగా విద్యార్ధి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి. లయన్స్ క్లబ్ లో చేరి ఎన్నో ఉచిత వైద్య శిభిరాలతో పాటు నిరుపేదలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు పుస్తకాల పంపిణి, అల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కమిషన్ లో చేరి 15 సంవత్సరాల పాటు జంట నగరాల అధ్యక్షుడుగా బడుగుల, పీడిత ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారని అన్నారు. రెడ్డిశ్రీనివాసరావు చేస్తున్న సేవ కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా కాపు కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు జీవీఎన్ రావు ప్రధాన కార్యదర్శి నాగు, ప్రతినిదులు దేవరకొండ శ్రీనివాసరావు, కొత్తపల్లి రాంబాబు, పులినత్యనారాయణ, దాసరి ప్రసాద్, కోసూరి, రామోహ్మన్ రావు, రాబారావు, నానాజీ, శివ, ఉంగరాల నాయుడు, బాలక్రిష్ణ, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం!!

***అభివృద్ధికి మారుపేరు రామగుండం నియోజకవర్గం***

***అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ఎమ్మెల్యే పాలన***

***త్వరితగతిన యు.హెచ్.సి. నిర్మాణ పనులు పూర్తి చేయాలి***

***టీపీసీసీ సెక్రెటరీ పెద్దెల్లి ప్రకాష్***



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 17 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజా ఆరోగ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని టీపీసీసీ సెక్రెటరీ పెద్దెల్లి ప్రకాష్ అన్నారు. ఈ మేరకు సోమవారం రామగుండం నియోజకవర్గం పరిధిలోని ఫైవ్ ఇంక్లైన్ కాలనీలో నిర్మితమవుతున్న అర్బన్ హెల్త్ సెంటర్ (యు.హెచ్.సి.) నిర్మాణ పనులను నాయకులు ప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే సూచన మేర ఎట్టి పరిస్థితుల్లో నాణ్యతలో లోపం రావద్దని కోరారు. అభివృద్ధికి మారుపేరు రామగుండం నియోజకవర్గం అని అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ఎమ్మెల్యే పాలన సాగుతున్నట్లు హర్షం వ్యక్తం చేశారు. అతి త్వరలోనే అర్బన్ హెల్త్ సెంటర్ పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

# వివేకానంద నగర్ లో చాయ్ వెన్యూ కడక్ పునేరి చాయ్ స్టాల్ ప్రారంభం...



**ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...**

**కూకట్ పల్లి, నవంబర్17(వార్తాప్రభ):** వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా ప్రారంభమైన చాయ్ వెన్యూ కడక్ పునేరి చాయ్ గ్రాండ్ ఓపెనింగ్ వేడుక సోమవారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు గురుస్వామి హాజరై ప్రారంభించారు. నిర్వాహకుల ఆహ్వానాన్ని మన్నించి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యఅతిథి వడ్డేపల్లి రాజేశ్వరరావు ని చాయ్ వెన్యూ ప్రోపరేటర్ రమేష్ ఘనంగా స్వాగతం పలీకి శాలువాతో సన్మా నించారు .ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఇలా చిన్న వ్యాపారాలను ప్రారం భించడం అభినందనీయంమని, వ్యాపారంలో నాణ్యతను శుభ్రతను పాటించి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి, వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని చాయ్ వెన్యూ యజమాని రమేష్ ని అభినందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు రవి ,ఇతర విశిష్ట అతిథులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కవి సమ్మేళనం.....



**నూజివీడు,** నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం నూజివీడు ప్రధమ శ్రేణి గ్రంథాలయ ఆవరణంలో ప్రముఖ కవులచే కవి సమ్మేళనం నిర్వహించారు, ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కవి శేషయ్య అధ్యక్షతన నిర్వహించారు,

# వీ.ఆర్.ఏ ల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

**ఎన్టీఆర్ జిల్లా సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన జిల్లా సహాధ్యక్షుడు చిలపరపు మధుబాబు**



విజయవాడ /జి.కొండూరు: **నవంబర్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా పరిధిలో పని చేస్తున్న వీఆర్ఎ ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వీఆర్ఎ ల సంఘం జిల్లా సహాధ్యక్షులు మధుబాబు డిమాండ్ చేశారు.ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న గ్రామ రెవిన్యూ సహాయకులు (వీఆర్ఎ లు)విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్ డి వొ) కావూరి చైతన్య ను సోమవారం కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన వీఆర్ఎల సీనియారిటీ జాబితా ప్రకటించి వీఆర్ఎ లకు అటెండర్ వాచ్మెన్, డ్రైవర్లు, రికార్డు అసిస్టెంట్ ప్రమోషన్ కల్పించా లని, ఎన్నో సంవత్సరాలుగా రు.10,500 జీతం తో కుటుంబ పోషణ భారంగా ఉందని,ప్రభుత్వ కార్యక్రమాలలో అన్ని సంక్షేమ పథకాల అమలు లో మా వంతు సహాయ సహకారాలు అందిస్తు న్నామని తెలియ చేశారు.వీఆర్ఎల సమస్యలపై ఆర్ డి వొ చైతన్య సానుకూలంగా స్పందించిన్నట్లు వి ఆర్ ఏ లు తెలిపారు.

# వెల్దండలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కశిరెడ్డి శ్రీకారం.



**ఎల్బీనగర్/ వార్తప్రభ (నవంబర్ 17):**వెల్దండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పలు అభివృద్ధి కార్యక్రమాల్ని ప్రారంభించారు. ఐమాక్స్ లైట్లను ప్రారంభించి,నూతన ఇందిరమ్మ ఇళ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అదేవిధంగా స్థానిక చెరువులో చేప పిల్లలను వదలడం ద్వారా జీవవైవిధ్యానికి చేయూతనిచ్చారు. అలాగే లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ లీడర్లు, అధికారులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలను ప్రారంభించిన పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు బోస్



**కంకిపాడు నవంబర్ 17 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండలంలోని నెప్పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం వద్ద రైతు పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి ట్రాక్టర్ పై తరలించే ధాన్యాన్ని పిఎసిఎస్ అధ్యక్షులు బాస్, తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గోవింద్ జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులు ఖాతాలో డబ్బులు జమవుతున్నాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.





డాక్టర్ వై పాండు రంగారావు యాదవ్, టి గణేష్ బాబు యాదవ్, మురళి యాదవ్ మరియు పలువులు అందించిన ఆర్థిక సహకారంతో శ్రీశైలంలోని శ్రీకృష్ణ యాదవ నిత్య అన్నదాన సత్రంలో దాదాపు 1500 మంది భక్తులకు ఆదివారం ఉదయం, సాయంత్రం భోజన వసతి కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అఖిల భారత శ్రీకృష్ణ యాదవ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు గొర్ల సత్యనారాయణ నేతృత్వంలో యాదవ నాయకులు ఏస్.పార్ధ సారథి యాదవ్ మరియు మేనేజర్ రాగాల శివ యాదవ్ పర్యవేక్షించిన చిత్రం **వార్తా ప్రభ, శ్రీశైలం**